షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2 సంచిక : 4 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 6 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE :4 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 6 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## ప్రైవేట్ ఆస్తుల స్వాధీనం కుదరదు!


- చారిత్రాత్మక తీర్పును వెల్లడించిన 'సుప్రీం'..
- 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం ప్రతి ప్రైవేటు ఆస్తిని కమ్యూనిటీ ఆస్తిలో భాగంగా పరిగణించలేమని స్పష్టం
- చట్టాలు, విధానాల రూపకల్పనలో రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వాలు పాటించాలని ఈ ఆర్టికల్ చెబుతుంది
- ప్రైవేట్ యాజమాన్యంలోని ఆస్తులు ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చు




## కెనడాది నిరాధార ఆరోపణలు చేస్తోంది



- మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా...!
- కెనడాపై జైశంకర్ తీవ్ర ఆగ్రహం
- భారత దౌత్యవేత్తలపై నిఘా పెట్టిందని... ఇది సరికాదని మండిపాటు
- అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని విమర్శ



### పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు

- నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు జరగనున్న సమావేశాలు
- పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన
- మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి
- దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం

## సహజ వనరులు ఒకరి సొత్తు కాదు..
# ఒకరి సొంతం కాదు

- పెట్రోల్ బాంబులు వేసి భయభ్రాంతులకు గురిచేశారు
- పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది
- ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారు
- 2009లో ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారు.
- ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారు



**నరసరావుపేట**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం.. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను ఆయన పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఈ సరస్వతి పవర్ ప్రాజెక్ట్ తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2009లో ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారని చెప్పారు. తాము పరిశ్రమ ఏర్పాటు చేసి.. అందులో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. ఈ భూములు విక్రయించేలా నాటి పెద్దలు నమ్మబలికారన్నారు. ఇష్టం లేకున్నా.. - మిగతా3లో



## వైసీపీ చేసింది పాపం
## కూటమి సర్కార్‌ది శాపం

- ఏపీలో విద్యుత్ ఛార్జీలపై మండిపడ్డ వైఎస్ షర్మిల
- వైసీపీ ప్రభుత్వానికి, మీకు ఏంటి తేడా?
- విద్యుత్ చార్జీల అంశంలో షర్మిల విమర్శనాస్త్రాలు
- ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆగ్రహం
- మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపు

**అమరావతి**

ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపుపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. విద్యుత్ ఛార్జీలపై గత ప్రభుత్వం చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సింది పోయి.. ఆ పాపపు పరిహారాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తినే మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.18వేల కోట్ల సర్దుబాటు ఛార్జీలు వసూళ్ల విషయంలో.. మా తప్పేం లేదని, మాకు అసలు సంబంధమే లేదని.. భారం మాది కాదని.. ప్రజల మీదే ఆ మొత్తాన్ని మోపుతున్నారని విమర్శించారు. సర్దుబాటు కాదు ఇది.. ప్రజలకు "సర్దుపోటు" అని అన్నారు. - మిగతా3లో

### వ్యవసాయం, ఆక్వా రంగాలకు
## కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్
- వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లే దర్శనం ఇస్తున్నాయి
- యుద్ధ ప్రాతిపదికన గుంతలు పూడ్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.826 కోట్లు కేటాయించింది



**బాపట్ల జిల్లా**

బాపట్ల జిల్లాలో టూరిజాన్ని ప్రోత్సహించి, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హామీ ఇచ్చారు. బాపట్ల జిల్లాలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, ఇన్‌చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటించారు. కర్లపాలెం మండలం యాజీలి వద్ద మంత్రులు రోడ్డు గుంతలు పూడ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ.... వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లే దర్శనం ఇస్తున్నాయని మండిపడ్డారు. యుద్ధ ప్రాతిపదికన గుంతలు పూడ్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే - మిగతా3లో



## దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం

- రాజకీయ ఒత్తిళ్లతో కాదు.. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాం.. ఏపీ డీజీపీ కీలక వ్యాఖ్యలు
- శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయను
- గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదు




## కచ్చితత్వంలేని సమాచారం

- వికీపీడియాకు కేంద్రం నోటీసులు
- సమాచారంలో పక్షపాత ధోరణి, తప్పుడు సమాచారం ఉంటోందన్న కేంద్రం
- కచ్చితత్వంలేని సమాచారం ఉంటోందని పలువురి నుంచి ఫిర్యాదులు
- మధ్యవర్తిగా కాకుండా పబ్లిషర్‌గా ఎందుకు పరిగణించకూడదని కేంద్రం ప్రశ్న

## వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్

- ఆ ముగ్గురూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు..
- వాసంశెట్టిని కొంత మంది కావాలనే అతిగా ట్రోల్ చేస్తున్నారు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో సీఎం తమకు టార్గెట్ ఇచ్చారు
- అది రీచ్ కాకపోవడం వల్లే వాసంశెట్టిని చంద్రబాబు మందలించారని చెప్పారు
- ఆయన పాలన పూర్తయ్యే సరికి రాష్ట్రం వెంటిలేటర్ మీద ఉంది
- కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఏపీకి ఆక్సిజన్ అందించింది



**అమలాపురం**

ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు మందలించడంపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఈ విషయంలో వాసంశెట్టిని కొంత మంది కావాలనే అతిగా ట్రోల్ చేస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో సీఎం తమకు టార్గెట్ ఇచ్చారని, అది రీచ్ కాకపోవడం వల్లే వాసంశెట్టిని చంద్రబాబు మందలించారని చెప్పారు. అమలాపురంలో నిర్వహించిన ఎన్డీయే కూటమి సమావేశంలో కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు - మిగతా3లో

## సహజ వనరులు ఒకరి సొత్తు కాదు..

# ఒకరి సొంతం కాదు

-మొదటిపేజీ తరువాయి

ఈ భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకు వచ్చారని వివరించారు. అందుకోసం ప్రజలు, రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు.

ఆ క్రమంలో పెట్రోల్ బాంబులు వేసి వారిని భయపెట్టారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి వేధించి చంపేశారన్నారు. ఫర్నిచర్‌పై కోడెలను వేధించిన వ్యక్తి.. ప్లాంట్ పేరుతో భూములు లాక్కున్నారంటూ వైఎస్ జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు.

అలా లాక్కున్న భూముల్లో 20 ఎకరాలు వేమవరంలోనే ఉన్నాయని చెప్పారు. అయితే ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మాత్రం ఊరుకునేది హెచ్చరించారు. అలాగే 24.78 ఎకరాల కుంటలు, చెరువులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. అలా భూములు లాక్కొని సొంత ఆస్తి మాదిరిగా కుటుంబంలో కొట్టుకుంటున్నారని డిప్యూటీ సీఎం వ్యంగ్యంగా పేర్కొన్నారు. సహజ వనరులు ఒకరి సొత్తు కాదు.. ఒకరి సొంతం కాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇక పోలీస్ ఉన్నతాధికారులు సైతం మెత్తబడిపోయారన్నారు. లేకుంటే వారు సైతం భయపడుతున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. స్థానిక యువతను గత ప్రభుత్వంలోని వారు భయపెడితే ఊరుకుంటారా? పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు వేసి బెదిరిస్తుంటే ఏం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు.



ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులది కాదా? రౌడీయిజాన్ని అరికట్టాల్సిన బాధ్యత పోలీసులదని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. వైసీపీ నాయకులు ఇంకా తమ ప్రభుత్వమే అధికారంలో ఉన్నదన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. శాంతి భద్రతలు అంటే ఎంత బలంగా ఉంటాయో వాళ్లకు చూపించాలని పోలీస్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

**సరస్వతి సిమెంట్ భూములపై విచారణ చేపట్టాలి**

ఏపీలోని పల్నాడు జిల్లాలో వైఎస్ జగన్ కుటుంబీకులు సరస్వతి సిమెంట్ కంపెనీ పేరుతో ఆక్రమించుకున్న భూములపై విచారణ చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మాచవరం, వేమవరం, చెన్నాయపాలెంలో మంగళవారం సరస్వతి భూములను పరిశీలించారు. దాదాపు అరగంట పాటు భూములు పరిశీలించిన అనంతరం ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా ఉండేందుకు వచ్చామని తెలిపారు. రైతులను బెదిరించిన వారిపై పోలీసులు ఉపేక్షించవద్దని అన్నారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి చంపారని విమర్శించారు.

# వైసీపీ చేసింది పాపం.. కూటమి సర్కార్‌ది శాపం

-మొదటిపేజీ తరువాయి

కూటమి సర్కారు ప్రజలకు ఇచ్చిన భారీ కరెంటు షాక్ అని వ్యాఖ్యానించారు. విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వ పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సిన కూటమి ప్రభుత్వం, ఆ పాపపు పరిహారాన్ని ప్రజల నెత్తినే మోపుతోందని మండిపడ్డారు. రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు, వసూళ్ల విషయంలో తమ తప్పేం లేదని, తమకసలు సంబంధమే లేదని, ఆ భారం తమది కాదని, ప్రజలపైనే ఆ భారం మొత్తం మోపుతున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సర్దుబాటు కాదని, ప్రజలకు సర్దుపోటు అని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన భారీ కరెంట్ షాక్ అని పేర్కొన్నారు.

"విద్యుత్ చార్జీల అంశంలో వైసీపీ చేసింది పాపం అయితే, రాష్ట్ర ప్రజలకు టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం పెడుతున్నది శాపం. గత సర్కారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఏమిటి సంబంధం? ప్రభుత్వం ఎక్కువ ధరకు





విద్యుత్ కొనుగోలు చేస్తే, ఆ అదనపు భారాన్ని ప్రజలపై మోపుతారా? విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత ఐదేళ్లలో వైసీపీ మోపిన భారం రూ.35 వేల కోట్లు అయితే, ఈ ఐదు నెలల్లో కూటమి ప్రభుత్వం మోపిన భారం రూ.18 వేల కోట్లు! వైసీపీకి మీకు తేడా ఏంటి? వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచిందని అన్నారు... కూటమి అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచబోమన్నారు... అవసరమైతే 30 శాతం తగ్గిస్తామని కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటే, అదనపు భారాన్ని ప్రజలపై మోపకూడదన్న చిత్తశుద్ధి మీకుంటే వెంటనే ఆ రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. అదనపు భారం తగ్గించేందుకు నిధులు ఇవ్వాలని మోదీని గల్లా పట్టి అడగండి. ఇకపై ప్రజల నుంచి ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా ఒప్పుకునేది లేదు. ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోంది. ట్రూఅప్ చార్జీల రూపంలో అధిక విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా రేపటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తరఫున పిలుపునిస్తున్నాం" అని షర్మిల ట్వీట్ చేశారు.

# రుషికొండ భవనాలపై ప్రజల సలహాలు

**విశాఖపట్టణం :** విశాఖ పర్యటనలో రుషికొండ కట్టడాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు..విలాసాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకున్నారని మండిపడ్డారు. రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదన్న ముఖ్యమంత్రి?వందల కోట్ల ప్రజాధనంతో వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ మేరకు సలహాలు-సూచనలను ఇవ్వాలంటూ ప్రజలకు సూచించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై ఏడు బ్లాక్‌ల్లో భవనాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం ఓటమి పాలవడంతో..ఈ భారీ భవనాలు చర్చనీయాంశమయ్యాయి. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుండడంతో.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం.మరోవైపు రుషికొండ భవనాలను ఏపీ రాష్ట్ర మ్యూజియంగా మార్చాలంటోంది..బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటక్షన్ కమిటీ. ఉత్తరాంధ్రలో లభించిన బౌద్ధ అవశేషాలను భవనాల్లో ప్రదర్శనకు ఉంచాలని చెబుతోంది. జాతీయ-అంతర్జాతీయ సెమినార్ల కోసం పరిశోధకులకు కావలసిన సాంకేతిక సౌకర్యాలు కల్పించేలా భవవాలను వాడుకోవాలని ప్రభుత్వానికి ఆ సంస్థ సూచిస్తోంది.గతంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం కోసం రుషికొండలో భవనాలను నిర్మించినట్టు ప్రచారం జరిగింది. అయితే జగన్ ప్రభుత్వం ఓటమిపాలవడంతో.. ఇప్పుడు వాటిని కూటమి సర్కార్ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు రుషికొండలో భవనాలను చూసి ఆశ్చర్యపోతున్న చంద్రబాబు.. అమరావతిలో అలాంటి భవనాలు ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నిస్తోంది..వైసీపీ. రుషికొండలో నిర్మించిన అద్భుతమైన కట్టడాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ మండిపడుతోంది.నిర్వహణపరంగా చూస్తే రుషికొండ భవనాలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఏం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై ప్రభుత్వం ప్రస్తుతం దృష్టిపెట్టింది. మరోవైపు భవనంపై వివిధ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. మరి దీనిపై కూటమి సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి

**6 నెలల నుంచి నిరుపయోగం**



ఈ ప్యాలెస్‌ల కంటే ముందు.. ఈ రిషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేది. ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం తెచ్చిపెడుతున్న రిసార్ట్స్‌ని కూల్చేసి.. కొండను తొలిచి.. 22 ఎకరాలను చదును చేసి.. ఈ భారీ నిర్మాణాలను చేపట్టారు. ఈ ప్యాలెస్ కోసం టూరిజం శాఖకు చెందిన కాటేజీలను కూల్చడమే కాదు.. దీనికి పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని వాదనలు ఉన్నాయి. నాలుగున్నర ఎకరాల్లో భారీ భవనాలు నిర్మించారు. ఐదు ఎకరాల్లో వందలాది మొక్కలతో.. ల్యాండ్ స్కేపింగ్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారు. ఈ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో.. సెవెన్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, కాటేజీలు నిర్మిస్తున్నామని మభ్య పెట్టారు. కానీ.. ఐదు బ్లాకుల్లో బెడ్ రూంలు, డైనింగ్, లివింగ్ రూమ్స్, మీటింగ్ హాల్స్ నిర్మించారు. రాజభవనంలా.. విశాలంగా, విలాసవంతంగా ఈ ప్యాలెస్‌లను తీర్చిదిద్దారు. మాయాబజార్ సినిమాలోని మయసభను తలపిచేలా పెద్దపెద్ద గదులు, హాల్స్, ఫర్నీచర్‌తో నింపేశారు. పైగా.. ప్రతి నెలా లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం ఖర్చవుతుండటం.. అదనపు భారంగా మారింది. ఇప్పటివరకు ఒక్క విద్యుత్ శాఖకే.. 85 లక్షల కరెంటు బిల్లులు చెల్లించారట. దీనికితోడు.. గార్డెన్ మెయింటెనెన్స్, ఈ ప్యాలెస్‌కు సెక్యూరిటీ, రోజూ పనిచేసే సిబ్బందికి జీతాలు.. ఇలా నెలకు లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కోసం 400కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ రుషికొండ కోసం 420 కోట్లు పెట్టారన్నారు. ప్రజా కోర్టులో రుషికొండలో జరిగిన నేరంపై చర్చ జరగాలన్నారు. ఇక్కడ విలాసవంతమైన భవనాలు చూసి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. పర్యాటక శాఖకు కూడా రుషికొండ కాస్ట్లీ ఎఫైర్ అయ్యిందన్నారు. రుషికొండ కోసం ప్రజాస్వామ్యం భారీ మూల్యం చెల్లించిందన్నారు. రుషికొండ చర్చ అవసరం లేదు శిక్ష మిగిలిందన్నారు.ఈ వ్యవహారంలోనే సర్వత్రా విమర్శలు రావడంతో పర్యాటక భవనాలని తొలుత ప్రచారం చేసిన వైసీపీ నేతలు తర్వాత పరిపాలన భవనాలని ప్లేట్ మార్చేశారు. కానీ ఇప్పటికీ కూడా వైసీపీ నేతలు ఈ భవనాల వ్యవహారంలో మాట్లాడుతున్న వ్యాఖ్యలు ప్రజలను సైతం అయోమయనికి గురి చేస్తున్నాయి. రుషికొండలో జగన్మోహన్ రెడ్డి నిర్మించిన భవనాలు చూసి చంద్రబాబు ఆశ్చర్య పోతున్నారని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి భవనాలు అమరావతిలో తామెందుకు కట్టలేకపోయామో అని చంద్రబాబు ఆలోచించాలని అన్నారు అంబటి.రిషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి నేతలు.. ప్రజాధనాన్ని వృధా చేశారని.. ఆ భావనలను సొంత అవసరాల కోసం మాజీ సీఎం నిర్మించారని చెబుతున్నారు. మరోవైపు వైసీపీ నేతలు మాత్రం రుషికొండలో ఉన్నవి ప్రభుత్వ భవనాలే. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నానికి గత ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం దృష్టిలో ఉంచుకుని ఈ భవనాలను నిర్మించారని చెబుతున్నారు. వాటిని ఎలా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం ఇష్టమంటున్నారు. ఇరు వర్గాల వైఖరి ఎలా ఉన్నప్పటికీ భారీ మొత్తంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉండడం పట్ల ప్రజలు సైతం పెదవి విరుస్తున్నారు.

## దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం

ఏపీలో పోలీసులపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పందించారు. గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని.. అప్పట్లో జరిగిన తప్పులను సరిదిద్దడంపై దృష్టిపెట్టామని తెలిపారు. అనంతపురంలో మంగళవారం నిర్వహించిన ప్రొబిషన్ డీఎస్పీ పాసింగ్ పరేడ్‌లో హోం మంత్రి వంగలపూడి అనితతో కలిసి డీజీపీ పాల్గొన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీలకు పలు సూచనలు చేశారు. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణే తమ విధానం అని డీజీపీ ద్వారకా తిరుమల రావు స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లల్లో పనిచేయమని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై కామెంట్ చేయనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగ్గా విధులు నిర్వహించలేదని తెలిపారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని పేర్కొన్నారు. కేసు పెట్టకుండా భావ ప్రకటన స్వేచ్ఛ అంటూ నిందితులను అరెస్టు చేయలేదని చెప్పారు. ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించడం సరికాదని అన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత అయినా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపీఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. న్యాయం చేసేందుకే చట్టాలు, కోర్టులు ఉన్నాయని పేర్కొన్నారు.ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో వినియోగించలేదని ఏపీ డీజీపీ తెలిపారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. ప్రజలకు బాధ్యతాయుతంగా ఉండేలా పోలీసు వ్యవస్థలో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఐజీ సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని అన్నారు. ఆయనపై విచారణ నివేదిక జీఏడీకి వెళ్లిన తర్వాత తమకు వస్తుందని తెలిపారు.

## వ్యవసాయం, ఆక్వా రంగాలకు

## కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి

రూ.826 కోట్లు కేటాయించిందన్నారు. నెల రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా దీపం పథకం-2ను ప్రారంభించినట్లు తెలిపారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు.

**నదుల అనుసంధాన ప్రాజెక్టులపై మంత్రి నిమ్మల రామానాయుడు చర్చ...**

ప్రాధన్యతా ప్రాజెక్టుల పనులు నవంబర్ నెల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించిన విషయం తెలిసిందే. సీఎం ఆదేశాలను అమలు చేసేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు వరుస సమీక్షలు నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, చింతలపూడి, గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టులపై ఇరిగేషన్ ఉన్నతాధికారులు, ఏజెన్సీలతో విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిపారు. ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు, మేఘా ఇంజనీరింగ్ ఏజెన్సీ ఈ సమావేశానికి హాజరయ్యారు. రేపటి (బుధవారం) నుంచి పోలవరం ధయా ఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ నిర్మాణానికి సంబంధించి నిపుణులతో వర్క్ షాప్ నిర్వహణపై సమావేశంలో చర్చించనున్నారు. వెలిగొండ ప్రాజెక్టులో జగన్ ప్రభుత్వం చేసిన వైఫల్యాలను, దెబ్బతిన్న ఫీడర్ కెనాల్‌పై సమగ్ర రిపోర్టును తయారు చేసి సీఎం చంద్రబాబు నాయుడికి మంత్రి నిమ్మల రామానాయుడు అందివ్వనున్నారు.

## వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన వ్యక్తి జగన్

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. " రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని సీఎం చంద్రబాబు మాకు ఆదేశాలు ఇచ్చారు. అందులో భాగంగా టార్గెట్ రీచ్ అవ్వని మంత్రి సుభాశ్‌ను తండ్రిలాగా ఆయన మందలించారు. దాన్ని ఇంతగా ట్రోలింగ్ చేయటం మంచి పద్ధతి కాదు. అది మా పార్టీ అంతర్గత సమావేశంలో జరిగిన విషయం. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టభద్రుల ఓటర్ల నమోదులో వాసంశెట్టి వెనకబడి ఉండడం వల్లే ముఖ్యమంత్రి అలా మాట్లాడాల్సి వచ్చింది. దీన్ని కొంతమంది కావాలనే రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రతి పార్టీలోనూ ఇలాంటి విషయాలు సర్వసాధారణం. కూటమి పార్టీల మధ్య విభేదాలకు చెక్ పెట్టాలి. ఎన్డీయే కుటుంబంలో చిన్నచిన్న విభేదాలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలి. ఎలాంటి సమస్యలైనా నేను పరిష్కరిస్తా.

**జగన్ విర్రవీగాడు..**

గత ఐదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా తగలపెట్టిన వ్యక్తి వైసీపీ అధినేత జగన్. 30 సంవత్సరాలపాటు తానే సీఎం అని విర్రవీగిన జగన్‌కు ప్రజలు చరమగీతం పాడారు. ముఖ్యమంత్రిగా వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించిన వ్యక్తి ఫ్యాన్ పార్టీ అధినేత. ఆయన పాలన పూర్తయ్యే సరికి రాష్ట్రం వెంటిలేటర్ మీద ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఏపీకి ఆక్సిజన్ అందించింది. ఆయన అవినీతి డబ్బుతో పెట్టిన సాక్షి పేపర్, టీవీ.. ఎన్డీయే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయి.

**అభివృద్ధి చేద్దాం..**

వెనకబడిన కోనసీమ జిల్లాను అభివృద్ధి చేసుకుందాం. అమలాపురం పట్టణాన్ని సుందరంగా డెవలప్ చేయటానికి నేను సిద్ధం. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కోమసీమ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి అన్ని విధాలా సహకారం అందిస్తా. చంద్రబాబు, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ ఈ ముగ్గురూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు.

## ఏపీలో కరెంట్ షాక్ తప్పదా...

**గుంటూరు :** ఏపీ ప్రజలపై విద్యుత్ భారం పడనుంది. విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు డిస్కమ్ లు ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపాయి. ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ బహిర్గతం చేసింది. విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 19లోపు అభ్యంతరాలు తెలపాలని కోరింది.ఏపీ ప్రజలకు కూటమి సర్కార్ కరెంట్ ఛార్జీల షాక్ ఇవ్వనుంది. విద్యుత్ ఛార్జీల పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సమాచారం. అధికార పార్టీలు గత ప్రభుత్వం వైఫల్యం వల్ల విద్యుత్ ఛార్జీలు పెంచాల్సి వస్తుందని అంటున్నాయి. ప్రతిపక్ష వైసీపీ మాత్రం కూటమి ప్రభుత్వం బాదుడు మొదలుపెట్టిందని ఆరోపిస్తుంది.ప్రజలకు విద్యుత్ భారం పడనుంది. రాష్ట్రంలో ట్రూ అప్ ఛార్జీలు పెంచనున్నట్లు తెలుస్తోంది. ఇంధన సర్దుబాటు ఛార్జీల కింద డిస్కమ్‌లు రూ. 11,826 కోట్ల ప్రతిపాదనలను ఏపీఈఆర్సీకి పంపినట్లు సమాచారం. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఛార్జీల పెంపు ప్రతిపాదనలు డిస్కమ్ లు ఈఆర్సీకి పంపాయి. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 19వ తేదీలోపు లిఖిత పూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని ఏపీఈఆర్సీ కోరింది. అయితే 2022-23 సంవత్సరానికి ఇంధన సర్దుబాటు పేరుతో రూ. 6200 కోట్లకు ఈఆర్సీ ఆమోదం తెలిపింది. బాదుడే బాదుడు అంటూ గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. విద్యుత్ ఛార్జీల పెంపుపై వామపక్షాలు, విద్యుత్ వినియోగాదారుల సంఘాలు ఆందోళన చేస్తున్నాయి.అధిక ధరలతో ఒక వైపు, ఆదాయాలు తరిగిపోయి మరో వైపు సతమతమవున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 11 వేల కోట్ల రూపాయలు, గతంలో రూ.6 వేల కోట్లు మొత్తం రూ.17 వేల కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారం వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం ఓ ప్రకటన తెలిపింది. ప్రభుత్వం వెంటనే ఆ ప్రతిపాదనను ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. 2023-24 సంవత్సరానికి ఈఖఖఅం ఛార్జీల పేరిట ట్రూ అప్ ఛార్జీలు పెంపు ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్ లు) సోమవారం నోటిఫికేషన్లు ఇచ్చాయి. ఇటీవల వేసిన రూ. 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాక ముందే అంతకు రెట్టింపు భారాన్ని ప్రజలపై మోపడం దారుణమని సీపీఎం మండిపడింది. మొత్తం కలిపి 17 వేల కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం సరికాదంది. తాజా ప్రతిపాదనలో యూనిట్ విద్యుత్ కు గరిష్టంగా రెండున్నర రూపాయలు వడ్డిస్తున్నారని ఆరోపించింది."నిరుపేద గృహస్తులు యూనిట్ కి చెల్లించే 1.90 పైసలకు ఇది 130 శాతం అధికం. డిస్కముల ప్రకటనలో మొత్తం ఎంత భారం వేశారో, అది ఎందుకు అవసరం అయ్యిందో కనీసం ఒక్క వాక్యం కూడా ఇవ్వకపోవడం ప్రజలను మోసగించడమే. ఉన్న ప్రభుత్వ జెన్కో ప్లాంట్ల నుంచి కరెంటు తీసుకోకుండా అధిక ధరలకు ఓపెన్ మార్కెట్ లో కొనుగోలు చేయడం ఇందుకు ముఖ్య కారణం.

షణ్ముఖ వెలుగు
ePaper www.shanmukhavelugu.com
3 | 06.11.24 బుధవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# గ్రానైట్ వ్యర్థాలు వేసుకునేందుకు స్థలం మంజూరు చేయాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కోరిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ అసోసియేషన్






**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, నవంబర్ 5)**

మండలంలోని రామతీర్థంలో జరిగిన చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ అసోసియేషన్ సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ముందుగా గ్రానైట్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రానైట్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలను వేసుకొనిటకు ఖాళీ స్థలము మంజూరు చేయించవలసిందిగా కోరారు. గ్రానైట్ క్వారీల నుండి తీసిన రా మెటీరియల్‌ని ఇక్కడ ఫ్యాక్టరీలకు సరఫరా చేసే విధంగా చూడాలని కోరారు.

# జనవరికి కొత్త అక్రిడేషన్లు ఇస్తాం

## అక్రిడేషన్ల పాత జీవోను సవరించి కొత్త జీవో ఇస్తాం

## ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరిస్తాం

## ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంతో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు జనవరిలో కొత్త అక్రిడేషన్లు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చి తీరుతామని రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడించారు. మంగళవారం బాపట్లకు వచ్చిన ఆయనను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్ని అడిగి తెలుసుకున్నారు.ఐజేయూ అధ్యక్షుడు , తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో మంత్రితో మాట్లాడుతూ అనేక అంశాలను వివరించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే నేతలతో మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఆక్రిడేషన్లు కూడా ఇవ్వకుండా అన్యాయం చేసిందని, గత ప్రభుత్వం అక్రిడేషన్ల జారీ కోసం ఇచ్చిన జీవో ను మార్పు చేస్తామని చెప్పారు. అందుకోసం కొత్త నిబంధనలకు సంభందించి నివేదిక తయారు చేస్తున్నామని, అందరితో మాట్లాడి త్వరలో ఫైనల్ చేస్తామని చెప్పారు. అర్హులందరికీ అక్రిడేషన్లు ఇచ్చే విధంగా ముందుకు వెళ్తామన్నారు. అలాగే జర్నలిస్టుల కోసం పని చేసే సంఘాలకు కూడా ఆక్రిడేషన్ కమిటీల్లో ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఇంటి స్థలం తో పాటు.. ఇళ్లు నిర్మించి ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా 2018 లో సీఎం హోదాలో చంద్రబాబు జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు నిధి కేటాయించడంతో పాటు గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టిన విషయాన్ని ఐవీ సుబ్బారావు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. దీనిపై పూర్తి స్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించి వైసీపీ ప్రభుత్వం ఆపివేసిన జర్నలిస్టుల ప్రమాద భీమా పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి నిధులు ఇబ్బంది అయితే సొంతంగా నిధులు సమకూర్చి అయినా ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించి తీరుతామని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రిని కలసిన వారిలో ఐవీ సుబ్బారావు తో పాటు జాతీయ సమితి సభ్యులు సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు,బాపట్ల జిల్లా అధ్యక్షులు సీహెచ్ రాంబాబు, బాపట్ల జిల్లా యూనియన్ నాయకులు శ్రీనివాస రావు , స్థానిక జర్నలిస్టులు ఉన్నారు.



# రుణాల మంజూరులో ఉదారతతో వ్యవహరించాలి

## బ్యాంకుల ప్రతినిధుల సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా

## సైబర్ నేరాల పై బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలి

## ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయండి

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

అల్పాదాయ వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు ఉదారతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ, బ్యాంకర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించి నిర్దేశిత లక్ష్యాల మేరకు లబ్దిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్లగా నిర్ణయించగా, 2024 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి 13,420.90 కోట్ల రుణాలు మంజూరు చేసి 65.17 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్ లో రూ.3900.40 కోట్ల లక్ష్యానికి గాను, 2024 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి రూ.5,141.38 కోట్ల రుణాలను అందజేసి 131.81 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి రబీ లో రూ. 4737.16 కోట్లు లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సీసీ ఆర్ సి కార్డ్ ఉన్న ప్రతి కౌలు రైతుకు వారి అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో పశు సంపదను వృద్ధి చేసేలా రైతులకు పశు రుణాలను అందజేసి, రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను కోరారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 32,657 స్వయం సహాయక సంఘాలకు 1671.03 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2024 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి 10,880 స్వయం సహాయక సంఘాలకు (తరువాయి 4లో...)




# అర్జీలు పరిష్కారమయ్యేలా పర్యవేక్షించాలి

## డివిజన్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలకు సూచించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

తమ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) అర్జీలు సహేతుకంగా పరిష్కారం అయ్యేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత డివిజన్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలదే అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో స్థానిక ప్రకాశం జిల్లాలోని గ్రీవెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అర్జీలను క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరిస్తున్న తీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. 'మీకోసం' అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆడిట్ కూడా జరుగుతున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యలపై వస్తున్న అర్జీలు తగ్గుముఖం పట్టాయని, వచ్చిన ప్రతి అర్జీని సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. ' మీకోసం ' అర్జీలను పరిష్కరిస్తున్న తీరును రాష్ట్ర స్థాయి నుంచి ప్రభుత్వం కూడా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ దృష్ట్యా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ ఒక గంట పాటు 'మీకోసం' అర్జీలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కార గడువు చివరి తేదీ వరకు వేచి చూడకుండా సాధ్యమైనంత వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఉన్నందున నీటి వనరులు కబ్జాకు గురికాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, డీఎస్వో పద్మశ్రీ, ఆర్‌డిఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.






# ఎక్సైజ్ సూపరెండెంట్ అవినీతి, అక్రమ బదిలీల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

## మాదిగ సంక్షేమ పోరాట సమితి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్న కలెక్టర్ తమీమ్ అన్సారియా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న షేక్ ఖాజా మొహిద్దిన్ అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకి మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో (తరువాయి 4లో...)

# రుణాల మంజూరులో ఉదారతతో వ్యవహరించాలి

715.43 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు చేసి 42.81 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 1485 స్వయం సహాయక సంఘాలకు 59.40 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2024 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి 1757 స్వయం సహాయక సంఘాలకు 268.77 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందుకు సంబంధించి అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, బ్యాంకు అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బ్యాంకర్ల విధిగా ఆర్థిక



అక్షరాస్యత డిజిటల్ లిటరసీ కార్యక్రమాలు నిర్వహిస్తూ, నగదు రహిత లావాదేవీలు పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, గృహ ఆధారిత రంగాల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వారికి రుణ సౌకర్యంకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏఆర్. దామోదర్ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బ్యాంకర్లకు అవగాహన కల్పించారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలతో పాటు బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. కస్టమర్ కేర్ పేరిట మోసాలు ఎక్కువగా జరుగుచున్నవని వీటిపై ప్రజలు, బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ నగదు లావాదేవీలు ఎక్కువగా జరుగుచున్నందున, ఏటిఎం వద్ద వినియోగదారులు సంఖ్య తక్కువగా వుండటంతో నేరాలు జరుగుచున్నదని, సంబంధిత బ్యాంకర్లు ఎటిఎంల వద్ద గార్డులను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించేలా బ్యాంకుల్లో బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్.పి, బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు వసుంధర, రవి కుమార్, వ్యవసాయ, పశు సంవర్ధక, జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, డా. బేబి రాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర రావు, ఎపిఎంఐపి పిడి రమణ, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస రావు, జౌళి శాఖ ఏడీ ఉదయ కుమార్ అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సూపరెండెంట్ అవినీతి, అక్రమ బదిలీల అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేశారు. గత అక్టోబర్ నెల 11వ తేదీన పేర్న మిట్ట లిక్కర్ డిపో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, కోటి రూపాయల లిక్కర్‌ను ఎక్సైజ్ కానిస్టేబుల్ రమణ చౌదరి సూత్రధారిగా ఎక్సైజ్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు, ప్రభుత్వం నిర్వహించే షాపులకు తరలించి, ఆ అమ్మకాలపై లెక్కలు చూపకుండా తారుమారు చేసి, ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతోపాటుగా ఇటీవల జరిగిన ఆ శాఖలో బదిలీలలో ఐదేళ్లకు పైగా దీర్ఘకాలంగా ఒకే స్థానంలో చేస్తున్న హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ రైటర్ లాంటి ఎక్సైజ్ పోలీసులను, కొంతమందిని బదిలీ చేయకుండా ఉండేందుకు, పెద్ద స్థాయిలో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపించారు. ఆ శాఖలో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ అన్సారియా విచారణ చేపడతానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్పీఎస్ నాయకులు బాలాజీ మాదిగ, నారాయణ మాదిగ, జేమ్స్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ వ్యర్థాలు వేసుకునేందుకు స్థలం మంజూరు చేయాలి



కరెంటు చార్జీలు కూడా తగ్గించాలని కోరారు. అనంతరం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మీ కోరికలు న్యాయబద్ధంగానే ఉన్నాయని తన వంతు సాయంగా మీ విషయాలను స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌తో కలిసి



మంత్రివర్గ సభ్యులకు వివరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ సంస్థల యాజమానులు, ఫ్యాక్టరీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కలెక్టర్‌ను కోరిన డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం(డిజెఎఫ్)

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 5)**



వివిధ ప్రింట్, ఎలక్ట్రాస్ మీడియా సంస్థల తరపున జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు కుటుంబాలలోని పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ ఇప్పించవలసినదిగా కోరుతూ వర్కింగ్ జర్నలిస్టుల తరపున సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆంధ్రప్రదేశ్ డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం(డిజెఎఫ్)రాష్ట్ర ప్రతినిధి యన్.నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ ప్రింట్,ఎలక్ట్రాన్ మీడియా సంస్థలలో అనేక మంది పేద జర్నలిస్టులు విధులు నిర్వహించుచున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ వర్గాలకు చెందిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం వినతిపత్రంలో పేర్కొంది. ఇటీవల డిజెఎఫ్ ప్రకాశం జిల్లా ప్రతినిధులు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి చేసిన అభ్యర్ధన మేరకు విద్యాశాఖ అధికారులకు ఆదేశములు జారీచేసిన విషయాన్ని జర్నలిస్ట్ యన్.నాగార్జున రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లాలోని అన్ని మండల విధ్యశాఖాదికారులు కలెక్టర్ కార్యాలయం ఆదేశాలను అమలు చేయువిధంగా చర్యలు తీసుకోవలసినదిగా జిల్లా విధ్యశాఖాధికారికి జిలా కలెక్టర్ లేఖ రాశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వర్కింగ్ జర్నలిస్ట్స్ గుమ్మడి సూర్యప్రకాష, డి.రాంబాబు, దాసరి మణికంఠ, చుక్కా సాంబశివరావు, మిరియాల కోటేశ్వరరావు, గుడిమోటి అశోక్, దుర్గా, చిన్న తదితరులు ఉన్నారు.

**కలెక్టర్‌కు కృతజ్ఞతలు : డిజెఎఫ్ :** వర్కింగ్ జర్నలిస్టు కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ జెవి మురళికి ఆంధ్రప్రదేశ్ డెమోక్రాటిక్ జర్నలిస్ట్ ఫోరం(డిజెఎఫ్) కృతజ్ఞతలు తెలియజేసింది. అభ్యర్ధన చేసిన వెంటనే స్పందించినందుకు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## సెల్ టవర్ నిర్మాణ పనులను అడ్డుకున్న స్థానికులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో 10వ డివిజన్ జయప్రకాష్ కాలనీ ఎయిర్టెల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకున్నారు. సుమారు 300 కుటుంబాలు నివాసం వుంటున్న ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం ఏంటని ప్రశ్నించారు. అక్కడ జరుగుచున్న పనులను స్థానిక మహిళలు,పెద్దలు అడ్డుకున్నారు. స్థానికులు చేస్తున్న ఆందోళనను తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకొని పరిస్థితిని చక్కదిద్ది పనులను తాత్కాలికంగా నిలిపివేశారు,ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ మాసంలో సెల్ టవర్ నిర్మాణ పనులను చేపట్టడం కోసం ఎయిర్టెల్ కంపెనీకి చెందిన వారు ఇక్కడకి రావడం జరిగిందని తెలిపారు,అప్పుడు జనావాసాల మధ్య టవర్ నిర్మాణ పనులను ఎలా చేపడతామని వారిని ప్రశ్నించాలని అదే విషయాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళి నిర్మాణ పనులను ఆపి వేయాలని విజ్ఞప్తి చేశామని వారు తెలియజేశారు,తిరిగి మరల కంపెనీ వారు వచ్చి తమకు అనుమతులు వచ్చాయని అంటూ నిర్మాణ పనులు చేస్తున్నారు అని మండిపడ్డారు,చిన్న పిల్లలు పాటు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారు అనేక మంది ఇక్కడ జీవనం సాగిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు,ఇదే ప్రాంతానికి కూత వేటు దూరంలో అంగన్వాడీ కేంద్రం వుందని అక్కడ అనేక మంచి చిన్నారులు ఉంటారన్న విషయాన్ని కూడా మరిచి సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం ఏంటని ప్రశ్నించారు,సెల్ టవర్ నిర్మాణం వల్ల దాని ద్వారా వచ్చే రేడియేషన్ సమస్యతో అనేక రకాల అనారోగ్య సమస్యలతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం వుందని వారు తెలిపారు. తక్షణమే నిర్మాణ పనులను ఇక్కడ ఉప సంహరించుకొని ప్రజలకు దూరంగా వుండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## ప్రతి ఒక్కరికి చదువు నేర్పించాలి

**బోడపాడు, భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల్లో ఉల్లాస్ కార్యక్రమం**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 5)**

మార్కాపురం మండలంలోని డ్వాక్రా బజార్ నందు వెలుగు కార్యాలయంలో వయోజన విద్యాశాఖ, వెలుగు డిఆర్డిఏ ద్వారా వారి ఆధ్వర్యంలో ఉల్లాస్ అనే కార్యక్రమం ద్వారా మండలంలోని నిరక్షరాశ్యులైన వారిలో 950 మందికి మొదట విడతగా బోడపాడు భూపతి పల్లి బొందలపాడు గ్రామాలకు సంబంధించి వీరిని చదువు నేర్పేందుకు ఆయా గ్రామాల నుండి మొత్తం 95 మంది వాలంటీర్ టీచర్లను ఎంపిక చేయడం జరిగింది. వారితో పాటుగా ఆయా గ్రామాలకు సంబంధించిన గ్రామ సంఘ వీవోఏలకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారిని వై భాగ్యవతి మేడం మండల అభివృద్ధి అధికారి బి శ్రీనివాసులు వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ వై. చౌద రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యత ఆవశ్యకత గురించి మహిళలకు ఎంతైనా అవసరం ఉందని తెలిపారు.

డిజిటల్ లిటరసీ ఫంక్షనల లిటరసీ హెల్త్ ఎడ్యుకేషన్ మొదలు అంశాల పైన శిక్షణ అందజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి చదువు నేర్పాల్సిన బాధ్యత చదువుకున్న అందరి పైన ఉందని అయితే ప్రత్యేకించి ఈ కార్యక్రమంలో సేవా భావంతో ముందుకొచ్చిన వాలంటరీ టీచర్లను అధికారులు అభినందించి చక్కగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం డి.పిచ్చయ్య మండల సమైక్య అధ్యక్షురాలు ఝాన్సీ ఎల్ సి కొప్పుల నాగభూషణం, సీసీలు నాగయ్య, మనో కుమారి, వివోఏలు గ్రామాలలో ఎంపీ చేయబడిన వాలంటీర్ టీచర్స్ పాల్గొన్నారు.

## కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో, జిల్లా టీబి అధికారి ఖాదర్ వలి తనిఖీ నిర్వహించారు.వివరాలు.. ఉలవపాడు మండల పరిధిలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే సందర్భంగా జిల్లా అడిషనల్ డిఎంహెచ్వో , జిల్లా టీబీ అధికారి ఖాదర్ వలీ కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించడం జరిగింది. ఆశాలకు నేషనల్ ట్యూబర్క్లోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రాం (ఎన్ టి ఈ పి) 2025 కార్యక్రమంలో భాగంగా మన జిల్లాలు ఎటువంటి టిబి కేసు నమోదు కాకూడదని లక్ష్యంతో ఆశాలందరికీ ఇంటింటి సర్వే నిర్వహించి రెండు వారాలు పైబడి దగ్గు లేదా జ్వరము ఉన్న వారి నుండి కళ్లే సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపవలెనని టీవీ రహిత జిల్లాగా మన జిల్లాని మార్చాలని సూచించడం జరిగింది. అందులో భాగంగా కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆశలు అందరికీ టీములుగా రేపటినుండి సర్వే నిర్వహించడం జరుగుతుందని కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## గోను రసూల్‌రెడ్డి అకాల మరణం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు**




**(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 5)**

కొవిలంపాడు గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గోను రసూల్‌రెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మంగళవారం కొవిలంపాడులో రసూల్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబు రావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశ్ రావు,సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, సర్పంచ్ షేక్ బుజ్జి, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి చర్యలు చేపట్టాం జిల్లా కలెక్టర్ ఆనంద్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)**



మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాల్గవ జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు బ్యాంకుల తరహాలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లాలో సహకార సంఘాల ఆధునీకరణ, డిజిటల్కైజేషన్‌కు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆప్కాబ్ సహకారంతో జిల్లాలోని 78 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని రికార్డులు కంప్యూటరీకరణ పూర్తిదశకు వచ్చిందన్నారు. పిఎసిఎస్‌ల కంప్యూటరీకరణ వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, ఆన్‌ల్కైన్ సేవలకు, కోర్ బ్యాంకింగ్ సేవలకు అనుసంధానించబడి సభ్యులకు సత్వర సేవలు అందుతాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో నెల్లూరు డిసిసి బ్యాంకు, ప్రకాశం జిల్లా డిసిసి బ్యాంకునకు అనుసంధానించబడిన 61 పిఎసిఎస్ సంఘాలలో క్రియాశీలక సభ్యుల రుణాలు, డిపాజిట్లు, భూమి వివరాలు 87.99శాతం కంప్యూటరీకరణ పూర్తి అయినట్లు చెప్పారు. ప్రపంచ వికేంద్రీకత ఆహార భద్రతా పథకం కింద పడుగుపాడు పిఎసిఎస్‌కు అతిపెద్ద ధాన్యం నిల్వ కేంద్రం మంజూరైనట్లు, ఈ కేంద్రం ద్వారా బహుళ ప్రయోజన సేవలు రైతులకు లభించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. నాబార్డు సహకారంతో జిల్లాలో కొత్తగా బహుళ ప్రయోజన పిఎసిఎస్ సంఘాలు, మత్స్యకారుల సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు స్థాపించుటకు జాయింట్ కలెక్టరు అధ్యక్షతన జాయింట్ వర్కింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకారశాఖ అధికారి గుర్రప్ప, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ అధికారి రమేష్ నాయక్, నాబార్డ్ ఏజీఎం, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై పోలీసుల దాడి



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)

మండలంలోని పెద్ద నల్లకాలువ గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5,540 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాగేంద్ర స్వామి పుట్ట వద్ద మాజీ మంత్రి శిద్దా దంపతుల పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

నాగులచవితి పర్వదినం సందర్భంగా ఒంగోలు రంగా రాయుడు చెరువు వద్ద కొలువైవున్న నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగేంద్రునికి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పుట్టలో ఆవుపాలు సమర్పించారు.

## రుసుం అహమ్మద్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 5)

సిఎస్ పురం మండలంలోని కొవిలంపాడు గ్రామానికి చెందిన రుసుం అహమ్మద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు కొవిలంపాడు లోని వారి నివాస గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె వి ప్రకాశ్ రావు,సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి, డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, నున్నా వెంకట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో ప్రధాన సమస్యలను తెలియజేసిన కోఆప్షన్ సభ్యులు జమీర్ అహ్మద్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్ అహ్మద్ ప్రధాన సమస్యలను కౌన్సిల్ సమావేశంలో తెలియజేశారు. ముఖ్యంగా కాలువ పూడికతీత దోమల బెడద, టిట్కో అపార్ట్మెంట్ ప్రాంతంలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నగరంలో ఎన్నో నూతన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పెన్షన్లు ,దీపం పథకం, అన్న క్యాంటీన్ల ,ఉచిత ఇసుక, ద్వారా పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు . మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇద్దరు కలిసి కోటమిట్ట షాది మంజిల్ సామాగ్రి కు 10 లక్షలు, వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ షాది మంజిల్ నిర్మాణ పనులకు మంత్రి నారాయణ, రూ.50 లక్షలు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.50 లక్షలు మంజూరు చేస్తామనడం ముస్లిం మైనార్టీలందరికీ ఎంతో ఆనందంగా ఉందని మంత్రి నారాయణకి ఎంపీ వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సుప్రీం తీర్పును రద్దు చేయాలి

## మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అంశంలో సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేక తీర్పు అని ఈ తీర్పును పార్లమెంట్ వెంటనే రద్దు చేయాలని స్థానిక ఒంగోలులోని అంబేద్కర్ గ్రంథాలయ ఆవరణలో అంబేద్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల. కృష్ణ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు డిమాండ్ చేసారు.సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సహజ న్యాయ సూత్రాలు, రాజ్యాంగ నిబంధన లు అతిక్రమించి ఎస్సీ వర్గీకరణ, క్రీమిలేయర్ తీర్పు ఇచ్చారనీ మల్లెల వెంకట్రావు ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ ఆర్టికల్ 16(4)ప్రకారం రాజ్యాంగ బద్ధం అని, వర్గీకరణ, క్రిమిలేయర్, లు రాష్ట్రాలు అమలు చేసే అధికారం ఉందని చెప్పిన సుప్రీమ్ కోర్ట్, ఉదాహరణగా ఇందిరా సహాని తీర్పు చెబుతున్నారు. 1992వ సంవత్సరం లో వచ్చిన ఈ తీర్పు లో 9 మంది న్యాయమూర్తులు క్రిమిలేయర్ విధానం బీసీలకు మాత్రమే వర్తిస్తుంది, ఎస్సీ, ఎస్టీలకు వర్తిం చదని చెబితే, 6 గురు న్యాయమూర్తులు ఏవిధంగా ఎస్సీ,ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తిస్తుంది అని తీర్పు ఇస్తారు. ఇది మెజారిటీ న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పును అగౌరవ పరచటమే. ఈ తీర్పు చెల్లుబాటు కాదు. కేసు విచారణ ఓపెన్ కోర్ట్ లో జరగాలని సుప్రీమ్ కోర్ట్, నిబంధనలు ఉంటే, రివ్యూ పిటిషన్‌లు ఛాంబర్ కొట్టివేయటం, ప్రతివాదుల వాదనలు వినకుండా తీర్పు చెప్పటం,సహజ న్యాయ సూత్రాలు విస్మరించటమే అని మల్లెల తెలిపారు. రాజ్యాంగం భారత పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కులు కూడా పట్టించు కోకుండా, సుప్రీమ్ కోర్టు రాజ్యాంగం కంటే తామే సుప్రీమ్ అనే విధంగా వ్యవహరించడం దేశ సార్వభౌమత్వాన్ని కించపరచడమే అన్నారు. ఇది ఒక రకంగా దేశద్రోహ చర్య అని మల్లెల వెంకట్రావు అన్నారు. ఇలాంటి రాజ్యాంగం వ్యతిరేక తీర్పు ఇచ్చిన న్యాయ మూర్తుల ను అభిశంసన చేసి తొలగించాలని డిమాండ్ చేసారు. సుప్రీం కోర్ట్ ఇచ్చిన ఈ రాజ్యాంగ వ్యతిరేక తీర్పు రద్దు అయేంత వరకు ఉద్యమ కార్యాచరణ రూపొందెంచేందుకు 9వ తేది శనివారం చీరాల అంబేద్కర్ భవన్‌లో రాష్ట్రంలోని మాల నాయకులు సమావేశం నిర్వహిస్తున్నాం. ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలోని ముఖ్య మాల నాయకులు విధిగా హాజరు కావలిసినదిగా కోరారు. అనంతరం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయకుమార్‌ని కలిసి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మద్దతు తెలపాలని కోరారు. ఈ సమావేశంలో దళిత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళ రావు, దళిత నాయకులు సంపత్ కుమార్, అంబటి కొండలరావు, మాల నాయకులు మేడికొండ మురళి, వేమా బాలకోటి, మట్టిగుంట రామాంజి, యూత్ పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగంతో ఆక్రమణలకు పాల్పడుతున్నారు

### నెల్లూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో నగర సమస్యల పై వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గళం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

నెల్లూరు నగర మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగిన నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశానికి వైసీపీ కార్పొరేటర్లు వేలూరు ఉమా మహేష్ , ఊటుకూరు నాగార్జున, కరీముల్లా, నీలి రాఘవరావు, కామాక్షి దేవి, జయలక్ష్మి, నేతాజీ వేదవతి సుబ్బారెడ్డిలతో కలిసి వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిల్లో నగర నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలు 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. ప్రతి కార్పొరేటర్ వారి వారి డివిజన్ సమస్యలను పరిష్కార దిశగా తీసుకెళ్ళేందుకు కౌన్సిల్ సమావేశాలు తప్పనిసరి అని తెలిపారు. మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ చొరవ తీసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి కౌన్సిల్ సమావేశాలు తప్పనిసరిగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సభా సాంప్రదాయాలు పాటించేలా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తే మంచిదన్నారు.సర్వేపల్లి కెనాల్, జాఫర్ సాహెబ్ కెనాల్ కు సంబంధించి రివీట్ మెంట్ పనులు ఇంకా కొంత పెండింగ్లో ఉన్నాయని, అవి పూర్తి చేసి అక్కడ గ్రీనరీ అభివృద్ధి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో జాఫర్ సాహెబ్ కెనాల్ వద్ద వాకింగ్ ట్రాక్ నిర్మాణం, గ్రీనరి అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే ప్రయత్నం చేశామని తెలిపారు. కానీ ప్రస్తుతం అక్కడ వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను పక్కనపెట్టి పసుపు కలర్ బంకులు ఏర్పాటు చేసి, అధికార దుర్వినియోగంతో ప్రస్తుత ప్రభుత్వం ఆక్రమణలకు పాల్పడుతున్నారని అన్నారు . దీనికి నగర మేయర్, కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు. ఉదయం 6 గంటలకే జాతీయ రహదారుల నుంచి భారీ వాహనాలు నగరంలోకి ప్రవేశిస్తున్నాయని.. దీనివలన నగరవాసులు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారని, వాటిని నిరోధించే దిశగా దృష్టి సారించాలని కోరారు. అనంతరం నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నగర మేయర్ స్రవంతికి మెమోరాండం అందజేశారు.

## పల్లెవెలుగులో ప్రయాణించే వారికి ప్రోత్సాహక బహుమతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ఒంగోలు వారు పల్లెవెలుగు సర్వీసుల నందు ప్రయాణించు వారికి ప్రోత్సాహకముగా పొందూరు, తాళ్ళూరు, గుండాయపాలెం, కొణిజేడు రూట్ల నందు గిఫ్ట్ స్కీమ్ ను అమలు పరచడం జరిగినది. గిఫ్ట్ స్కీమ్ డ్రా ప్రతి 15 రోజులకు ఒకమారు డ్రా తీసి డ్రాలో గెలుపొందిన వారికి సీఎంఆర్ జ్యువెల్లరి వారిచే బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 5వ తేదీ న సాయంత్రం డి.శ్రీనివాసులు, డిపో మేనేజరు, ఆర్.ఎం. నాయక్, సూపరింటెండెంట్ (ట్రాఫిక్), మావూరి శ్రీనివాసరావు, సీఎంఆర్ జ్యువెల్లరీ అధినేత, ఒంగోలు వారి ఆధ్వర్యంలో డ్రా తీయడమైనది. ఈ డ్రాలో క్రింద తెలిపిన వారు బహుమతులు గెలుపొందారు. విజేతలు డిపో మేనేజరు కార్యాలయము నందు సంప్రదించి బహుమతులు తీసుకోవాలన్నారు. తాళ్ళూరు, ఆర్‌పీఎఆర్ విటల్, ఈస్ట్ పాయింట్ కాలనీ, వైజాగ్ 9296001954, కొణిజేడు, పొందూరు రత్నం, మొబైల్ నెం 9949471729, గుండాయయపాలెం అన్న, కరవది 9849752431 సంప్రదించాలన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలి



### 7న విద్యుత్‌శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

రాష్ట్ర ప్రజలకు దీపావళి కానుక సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని పేద కుటుంబాల్లో వెలుగులు నింపే దీపాన్ని వెలిగించామని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో ప్రక్క విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో దాదాపు 6 వేల కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ వినియోగదారులపై భారం మోపడం ఎన్డీఏ కూటమి దగా కోరుతున్నానికి నిదర్శనమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్రంగా విమర్శించారు. ఒక ప్రక్క నిత్యం పెరిగే నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరల తో ప్రజలు సతమతమవుతుంటే మరో ప్రక్క విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల మీద భారం మోపడం మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ఉందని సైదా తీవ్రంగా విమర్శించారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది 2,685 కోట్లు అయితే ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లు రూపంలో ముక్కు పిండి అదనంగా వసూలు చేసేది 6 వేల కోట్లు, ఇంకా 3 వేల కోట్లు ప్రజల పైనే అదనపు భారం పడుతుంది. దీపం 2 పథకం కింద వెలుగులు నింపే కార్యక్రమం దేవుడు ఎరుగు కరెంటు బిల్లు ల రూపంలో పేద కుటుంబాల్లో డబల్ ఇంజన్ సర్కార్ కారు చీకట్లు నింపు తుందని షేక్ సైదా ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరం అయితే 35% విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ప్రజలకు సమాధానం చెప్పాలని సైదా డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే ఎన్డీఏ కూటమి కూడా అదే బాటలో నడుస్తుందని వీరికి వారికి తేడా ఏమీ లేదనిలి దొందు దొందే ననిలి వైసిపి 5 ఏళ్లలో 35 కోట్లు ప్రజలపై భారం మోపితే ఎన్డీఏ సర్కారు కూడా అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే 6000 కోట్ల కు పైగా ప్రజలపై అదనపు భారం మోపడం దుర్మార్గమైన చర్యని సైదా మండిపడ్డారు. ఎన్డీఏ కూటమిలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్య పక్షం కాబట్టి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సైదా అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల ఏడో తేదీ ఒంగోలు నగరంలోని ఎలక్ట్రికల్ ఎస్సీ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న నిరసన కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సైదా కోరారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి




**ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయటం దారుణం**
**విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**
**పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు,**
**గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
**టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి**
**రానున్న బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.4.57 వేల కోట్లు కేటాయించాలి**
**ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో**
**ఈ నెల 18న సచివాలయాల ఎదుట నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయండి**
**మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

విద్యుత్ భారాలు ప్రజలపై మోపకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు గడవక ముందే రూ.6.72 వేల కోట్లు విద్యుత్ బాలల 30 ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమైంది అన్నారు. అంతేకాకుండా 2022-23,2023- 24 సంవత్సరాలకు సంబంధించి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు భాగాలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోరుకుంటున్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన విద్యుత్ బాధలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన టిడిపి,అధికారంలోకి వచ్చాక వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, గృహ వినియోగానికి, వాణిక్య విద్యుత్ అవసరాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు వేగవంతం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళు అన్న టిడిపి నేడు ఆ నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకు పోతుందో చెప్పాలని ధ్వజమెత్తారు. అలాగే గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలాలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న టిట్ కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపి ఆధ్వర్యంలో ఈనెల 18న సచివాలయాల ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గత40 సంవత్సరాలుగా నత్త నడకగా సాగుతున్న వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి రానున్న బడ్జెట్లో రూ. 4.57 వేల కోట్లు కేటాయించి ప్రాజెక్టును వెంటనే ఏడాదిలోపు పూర్తి చేసి ప్రకాశం,కడప,నెల్లూరు జిల్లా లలో సాగునీరు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన డి డి ఆర్ సి సమావేశంలో జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జిల్లా అభివృద్ధిపై అసంతృప్తి వ్యక్తం చేయటం జిల్లా వెనుకపాటు తనాన్ని తెలియజేస్తుందన్నారు. జిల్లాలో రైతుల నుంచి సేకరించిన భూములలో నిమ్జ్, దేనకొండ పారిశ్రామిక కారిడార్ లలో నిర్మాణాలు వెంటనే చేపట్టాలని, లేనిపక్షంలో భూములను రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఒంగోలు రిమ్స్ లో మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల వసతులు కల్పించాలని, మార్కాపురం రిమ్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, అందే నాసరయ్య,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ (ప్రీ క్రిస్మస్) వేడుకలకు అందరికీ ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)**

ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం డిసెంబర్ 21,22 తేదీల్లో నెల్లూరు పట్టణంలోని వీఆర్సి గ్రౌండ్స్‌లో నిర్వహించు ప్రీ క్రిస్మస్ ( ముందస్తు క్రిస్మస్) వేడుకలకు ఇవే మా హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నట్లు దామవరపు వినోద్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో దామవరపు వినోద్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరుగు ప్రీ క్రిస్మస్ వేడుకలలో మొత్తంగా 500 మంది క్రిస్మస్ క్వయర్ సహకారంతో ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరగబోతున్నాయని, ఈ ప్రీ క్రిస్మస్ వేడుకలలో అందరూ పాల్గొని దేవుడి నామ స్వరాన్ని తలుస్తూ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి, కార్యక్రమంలో పాల్గొని మీ దగ్గరలో ఉన్న క్రైస్తవ సోదరులు అందరినీ ఈ వేడుకలకు ఆహ్వానించాలని తెలిపారు. ప్రీ క్రిస్మస్ వేడుకలలో వాలంటీర్స్ గా చేయడానికి ఆసక్తిగా ఉన్నవారు మమ్మల్ని కొంచెం ముందుగా కాంటాక్ట్ అయ్యి మీ వివరాలు తెలుపగలరు అని ఆయన తెలిపారు. అలాగే ప్రీ క్రిస్మస్ వేడుకలలో పాటలు,నృత్యాలు మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొనాలి అని అనుకున్న వాళ్లు మమ్మల్ని ముందుగా కాంటాక్ట్ అవ్వవలసిందిగా చెప్పారు. ఈసారి అందరూ ఏకమై 500 క్రిస్మస్ క్వయర్ తో దేవుడు నామమును స్మరిస్తూ వేడుకలను అద్భుతంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు ఈ సమయంలో ఆహ్వానం అందని వారు మమ్మల్ని కాంటాక్ట్ అవ్వచ్చన్నారు.కాంటాక్ట్ అవ్వవలసిన నంబర్‌లు సెల్:దామవరపు వినోద్ ప్రకాష్ 9866720244, దామవరపు నవీన్ ప్రకాష్ 94412463063ను సంప్రదించాలన్నారు.






# అమ్మకు వందనం లేదు....

**నాన్నకు ఇంధనంలా పాలన**
**అన్ని ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా నే నిర్వహించాలి**
**పాలనలో కూటమి ప్రభుత్వం విఫలం**
**వైసిపి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు**









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

రాష్ట్రంలో అమ్మకు వందనం పథకం అమలు చేయకపోగా, నాన్నకు ఇంధనం పథకాన్ని మాత్రం ప్రభుత్వం అద్భుతంగా అమలు చేస్తుందని వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని కిల్లి షాపులలో మద్యం ఏరులైపోడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలలో ఫలితాలు ఒక విధంగా ఉంటే రాష్ట్రంలో మాత్రం కూటమి ఎలా గెలిచిందో ప్రజలకు అర్థమవుతుంది అన్నారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాము రాష్ట్రంలో ప్రజల మధ్యకు పోలేకపోతున్నామని చెప్పడం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఇష్టం వచ్చినట్లు మహిళను రేపు చేస్తాం, వైసీపీ కార్యాలయాలు కూల్చివేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్రంలో వందలాదిమంది ఐపీఎస్ అధికారులు ట్రైనింగ్ పొంది ఉన్న, ప్రభుత్వ మాత్రం ఖాళీలను భర్తీ చేయడంలో విఫలమైందన్నారు. ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మద్యం షాపులు ఊరికి దూరంగా ఉండాలని, మద్యం తాగేవారు కొనుగోలు చేసుకుని తమ ఇళ్లకు పోయి తాగేవారన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గొందిగొందికి బెల్ట్ షాపులు ఓపెన్ చేసి మద్యం ఏరులై పారిస్తున్నారన్నారు. దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలను బెదిరించటం, అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వానికి చరమగీతం పాడుతామన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, మాజీ ఎమ్మెల్యేలు టిజేఆర్ సుధాకర్ బాబు, కుందూరు నాగార్జునరెడ్డి, బుర్ర మధుసూదన్‌యాదవ్, అన్నా రాంబాబు, అద్దంకి ఇంచార్జ్ పాణెం హనిమిరెడ్డి, కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ, బత్తుల బ్రహ్మానందరెడ్డి, కటారి శంకర్, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందులాపురం రోడ్డులో శునకాల వీరంగం





**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)**

కంభం సినిమా హాలు సెంటర్ నుంచి కందులాపురం రాత్రివేళ ప్రయాణించాలంటే భయపడిపోతున్న ప్రయాణికులు, పాదచారులు కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి, పగలు తేడాలేకుండా వాహనదారులను వెంబడిస్తూ ప్రమాదలకు గురిచేస్తున్న సందర్భాలు అధికంగా జరుగుతున్నా పట్టించుకోని అధికారులు. స్థానిక ప్రజలు సంబంధిత అధికారులకు విన్నవించుకొంటే ఈవీధి కుక్కలను వేరే వీధిలో వేరే వీధి కుక్కలను ఈ వీధిలో వదిలారని ఇదెక్కడి విడ్డురాం అని, ఒక్క కిలోమీటరు పరిధిలోనే సుమారు 50 కుక్కలను దాటుకొని వెళ్లాలని పనులు చేసుకొని క్షేమంగా ఇళ్లకు వెళ్లలేక పోతున్నామని దయచేసి మాగోడు ఆలకించి కుక్కల బెడద నుండి మమ్మల్ని కాపాడాలని ఇప్పటికే చాలాసార్లు కరిచాయని, ఎన్నో ప్రమాదాలు కూడా జరిగాయని సంబంధిత అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా తృటిలో తప్పిన ప్రమాదం







**(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 5)**

జంగంగుంట్ల గ్రామ సమీపంలో అధిక బరువుతో మార్కాపురం నుంచి కంభం వస్తుండగా ఆటో బోల్తా పడింది. స్థానికుల వివరాల ప్రకారం మంగళవారం మార్కాపురం ఆటోలో అధిక బరువుతో సరుకులు వేసుకొని కంభం వస్తుండగా అదుపుతప్పి ఆటో బోల్తాపడిందని, ఆటోలో ఉన్నవారికి ఎలాంటి హాని జరగలేదని, సరుకులు పూర్తిగా నేలమట్టమయ్యాయని లోడు ఎక్కువ ఉండడం వలనే ఇలా జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి విచారణ చేపట్టారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్,**
**కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)**

విజయవాడ నడిగడ్డ మీద మహాత్మా జ్యోతిరావు పూలే 150 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజనుల పితామహుడు గొప్ప సంఘ సంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బహుజనులకు అంబేద్కర్,పూలేలు దేవుడితో సమానమని అలాంటి గొప్ప వ్యక్తుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం బహుజనుల ఆకాంక్షను గౌరవించాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో నడిగడ్డ మీద ఏర్పాటు చేయటం బహుజనులకు చాలా ఆనంద కరమని అన్నారు. అలాగే అంబేద్కర్ గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం 150 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక ఉలవపాడు జూనియర్ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ జీవి ఎస్ఎం జూనియర్ కళాశాల చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. పి ప్రవీణ్ జేఆర్, సీఈసీ, సిహెచ్ నాగేంద్ర జేఆర్ సీఈసీ, కెయోగేంద్ర జెఆర్ సీఈసీ, యు. చందు జేఆర్ఎంపీసీ, కె శ్రీకాంత్ జేఆర్సీఈసీ, కె హేమంత్ ఎస్ఆర్ సీఈసీ ఆరుగురు విద్యార్థులను అభినందించి ఈ నెల 6,7,8 తేదీలలో సింగరాయకొండలో నిర్వహిస్తున్న శిక్షణకు తరువాత 9,10,11 తేదీలలో విజయవాడలో జరిగే పోటీలకు పంపుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తెలిపారు.

## వీరేపల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)

మండల పరిధిలోని వీరేపల్లి రైతు సేవా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ అధికారి బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి పీఎం కిసాన్‌లో రైతుల సమస్యలను పరిశీలించారు. రైతులకు వ్యవసాయ పథకాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ పథకాలను మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారి బి.జ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో నూతన తోటల పెంపకం మరియు మామిడి పునరుద్ధరణ పథకం గురించి కూరగాయల పెంపకం వాటి ఆవశ్యకత మామిడి పంటలో నవంబర్ నెలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు గూర్చి వివరించారు. పూతవచ్చే సమయంలో మామిడి తోటలో తీసుకోవలసిన చర్యలు వివరించారు విచ్చల విడిగా పురుగుమందులు వాడకుండా సమీప ఉద్యాన అధికారి సూచన మేరకు పసుపు మరియు బులుగు జిగురు అట్టలు డిసెంబర్ నెల నుండి మామిడి తోటలో ఉంచాలని సూచించారు. అలాగే సింథటిక్ పైరిత్రాయిడ్స్ లేని మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి తిరుమల జ్యోతి, ఉద్యాన అధికారి బి జ్యోతి, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో నాగుల చవితి ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 5)

మండల కేంద్రమైన ఉలవపాడు దక్షిణ బైపాస్ వద్ద వేంచేసియున్న స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి సందర్భంగా మంగళవారం ఉదయం ఐదు గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు హైవేపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా హైవే పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భారీకేడర్స్ ఏర్పాటు చేశారు. నాగుల చవితిని మండలంలోని అన్ని గ్రామాలలోని శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## 15 మద్యం బాటిళ్లు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 5)

మండలంలోని అక్కపల్లి గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వాహకుడుని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ రవీంద్రారెడ్డి తెలిపారు. అతని వద్ద నుంచి 180 ఎంఎల్ 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# పోలవారమే కాదు.... వెలుగొండకు వారం కేటాయించాలి

### రైతులు ఇచ్చిన భూములను జిల్లా అభివృద్ధికి వినియోగించకపోతే వెనక్కి ఇవ్వాలి
### పక్కదారి పట్టిన ఉచిత ఇసుక పథకం
### అమ్మకు వందనం ఎక్కడ
### జిల్లా సమస్యలపై చర్చలేని డి డి ఆర్ సి సమావేశం
### వెలుగొండ ప్రాజెక్టుకు రానున్న బడ్జెట్ సమావేశాలు పూర్తిస్థాయి నిధులు కేటాయించాలి
### జిల్లా నుండి వలసల నివారణకు చర్యలేవి
### కృష్ణమ్మ నీటిన వడిసిపట్టే నాయకుడే లేడా
### జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ నిర్వహించే పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలి
### సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

పోలవరానికి కాదు, మూడు జిల్లాల ప్రజల కరువును నివారించే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి కూడా వారంలో ఒక రోజుని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుజ్జుల ఈశ్వరయ్య హాజరై మాట్లాడుతూ 40 సంవత్సరాల పాటు పాలకుల నిర్లక్ష్యానికి గురైన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి పోలవరంతో పాటుగా, వెలుగొండ ప్రాజెక్టుకు వారంలో ఒక రోజు కేటాయించాలన్నారు. జిల్లాలోని కనిగిరి ప్రాంతంలో నిమ్జ్ నిర్మాణానికి రైతుల నుండి తీసుకున్న 17,000 ఎకరాలు, దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ నిర్మాణం కోసం రైతుల నుండి తీసుకున్న 35 ఎకరాలను నిర్మాణాలు వెంటనే చేపట్టకపోతే రైతుల భూమిని వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్, రబి సీజన్లు దాటుతున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ. 20వేల పెట్టుబడి సాయం ఏదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అమ్మకు వందనం పథకాన్ని అమలు చేయకపోగా నాన్నకు ఇంధనం పథకాన్ని మాత్రం జోరుగా అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం సిండికేట్లనుండి ప్రజా ప్రతినిధులు 30% మేర వసూళ్లు చేయడం సోచనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా రాష్ట్రంలోని ప్రతి మహిళకు ప్రతినెల రూ. 15 వందలు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక పథకం పక్కదారి పట్టింది అన్నారు. అధికారుల బంతినీలలో భారీగా అవినీతి చోటు చేసుకుంటుంది అన్నారు. పూర్తిస్థాయిలో వెనుకబడిన జిల్లా అయిన ప్రకాశం జిల్లాలోని ఒక్క మండలాన్ని కూడా కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లాకు చెందిన ఇంచార్జి మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. డి డి ఆర్ సి సమావేశంలో జిల్లాలోని ప్రజా సమస్యలపై ఒక్కరు మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. కనిగిరి ప్రాంతంలోని నిర్మాణం లేని నిమ్జ్, దొనకొండ ప్రాంతంలోని పారిశ్రామి కారిడార్, మూతపడ్డ ఒంగోలు డైరీ, పరిశ్రమలు ప్రజా ప్రతినిధులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు ఇసుక వ్యాపారులతో, సారా వ్యాపారులతో, ఎర్రచందనం దొంగలతో, భూ కబ్జా దారుల తో చేతులు కలిపి జిల్లాను మరో స్టువర్టుపురం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా నుంచి ప్రతి రోజు ఉపాధి కోసం వేలాదిగా తరలి వెళుతున్న వలస కూలీలు వీరికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూడు నెలల కాలంలో శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నుండి బయటకు వదిలారు అన్నారు. కృష్ణమ్మ పరవళ్ళు తొక్కిందన్నారు. నీరంతా సముద్రం పాలైంది అన్నారు. కృష్ణమ్మ నీటిని వడిచిపట్టి ప్రజలకు అందించే నాయకుడు రాష్ట్రంలో లేరా అని ప్రశ్నించారు. అన్ని సమస్యలకు పరిష్కారం పోరాటమే మార్గం అన్నారు. జిల్లా సమస్యలు పరిష్కారం కోసం సిపిఐ చేపట్టే ఉద్యమాలకు ప్రజలు పూర్తిగా మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి ప్రభాకర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, అందే నరసయ్య, ఆర్ రామకృష్ణ, ఏం విజయ, నల్లూరి మురళి, జి బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కఠోర కృషితో బంగారు భవితకు బాటలు వేసుకోవాలి

### జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్
### వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేసిన ఎస్పీ











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో పోలీస్ సిబ్బందికి, వివిధ కళాశాలు, పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలగా నిలిచిన వారికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారు నగదు బహుమతులను అందజేశారు. పోలీస్ సిబ్బందికి " ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు", విధ్యార్థులకు "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర" అనే అంశాలపై వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతికి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేలు ప్రకారం నగదు బహూకరించారు. పోలీస్ సిబ్బందిలో విజేతలుగా మొదటి బహుమతి పి శ్రీదేవి, ద్వితీయ బహుమతి కె సత్యనారాయణ, తృతీయ బహుమతి బి ఎవాంజలి, స్కూల్, కాలేజీ విద్యార్థులలో విజేతలుగా మొదటి బహుమతి బి వెంకటమ్మ, ద్వితీయ బహుమతి ఎస్కే షకీబ్, తృతీయ బహుమతి డి పావన నందన, పోలీస్ పిల్లలలో విజేతలుగా మొదటి బహుమతి జి సాయి నిహారిక, యం ప్రీతీ అనన్య, వి తరుణ్‌లు ఎంపికయ్యారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరులకు నివాళిగా, వారి త్యాగాలను యువతకు పరిచయం చేయడం కోసం చేపడుతున్న ప్రేరణాత్మక కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలు ఒకటి అన్నారు. ఈ వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతంగా రాసారని విజేతలను అభినందించారు. విద్యార్థులు మంచి అలవాట్లను పాటిస్తూ చక్కగా చదువుకోవాలని, చదువుల్లో క్రమ శిక్షణ, హేతుబద్ధత, విశ్లేషణను అలవరుచుకోవాలని విద్యార్థులు వారి కిష్టమైన రంగాల్లో నిర్ధిష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకొవాలని, సరైన ప్రణాళిక, సమయ పాలన మరియు కఠోర కృషితో బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేసుకోని మంచి గుర్తింపు పొందాలని సూచించారు. విద్యార్థులు చదువులతో పాటు మంచి క్రీడలు, చక్కటి హాబీస్ అలవర్చుకోవాలని, ఫేక్ లోన్ యాప్స్, ఓటీపీ, ఆన్లైన్, పార్ట్ టైం జాబ్ మోసాలు, ఆధార్ కార్డు అప్డేషన్ తదితర సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఆత్మ రక్షణను పెంపొందించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఆడపిల్లలు చిన్నతనం నుంచి ఆత్మ రక్షణను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా జీవితంలో ఎటువంటి ఇబ్బంది ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోగలరని, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే ఏ విధమైన మానసిక సమస్యనైనా శారీరక సమస్యనైనా తనంతట తామే పరిష్కరించుకోవటానికి ఉపయోగపడే ఈ కరాటేని నేర్చుకోవటం నిజంగా చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్ అన్నారు. దేదీప్య చిన్న వయసు నుండే కరాటేలో మంచి ప్రతిభను కనబరిచి మన రాష్ట్రంలో ప్రకాశం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి 23వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మూడో బహుమతి గెలుపొందటం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యమ్.శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ దేదీప్య ఆడపిల్లలకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో కరాటేతో పాటు తన ఉన్నతమైన భవిష్యత్తుకు కూడా మంచి పునాదిని వేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్ వలి అపర్ణ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు యాజమాన్యాలు సత్వరమే స్పందించాలి







### ప్రభుత్వ యంత్రాంగానికి సమాచారం అందించాలి
### జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

మంగళవారం ఎస్ ఆర్ శంకరన్ హాల్లో పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదం సంభవిస్తే సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్,ఫైర్ తదితర శాఖల అధికారులకు వెంటనే తెలియ జేయడం యాజమాన్యాల కనీస బాధ్యత అని అన్నారు.చిన్న చిన్న ప్రమాదాలు జరిగినా వెను వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియ పర్చాలన్నారు. ఫ్యాక్టరీ, పరిశ్రమలు, కార్మిక, ఫైర్, బాయిలర్స్ శాఖల అధికారులతో కూడిన కమిటీ పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యల గురించి ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీల్లో గుర్తించి లోటు పాట్లను సరి చేయించాలన్నారు. ఈ తనిఖీల ఉద్దేశం ఆయా యాజమాన్యాలను ఇబ్బంది పెట్టడం కాదని, కేవలం పరిశ్రమలో ప్రమాదాలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు గురించి వారికి అవగాహన కల్పించడమే నన్నారురక్షణ సౌకర్యాలు మెరుగు పరచాలన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని,ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలూ తీసుకోవాలన్నారు.పరిశ్రమల్లో తనిఖీల సందర్బంగా గతంలో జరిగిన ప్రమాదాల వివరాలను కూడా పరిశీలించాలన్నారు. అప్పుడే వాటిని ఎదుర్కొనేందుకు తీసుకున్న చర్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా పరిశ్రమల్లో అంతర్గత భద్రత కు తీసుకున్న చర్యల మాదిరే, పరిశ్రమలన్నీ కలిపి సామూహికంగా అంబులెన్స్ ఏర్పాటు, భద్రతా పరికరాలను ఒక పూల్ గా ఏర్పాటు చేసుకోవడం వంటి భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పరిశ్రమల ప్రతినిధులు అడిగిన విధంగా ముత్తుకూరు పరిసర ప్రాంతంలో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి, ఈఎస్ఐ వైద్యశాల స్థాయి పెంచ దానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు, పరిశ్రమల శాఖ జియం మారుతీ ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ అశోక్ కుమార్, ఫాక్టరీ ఇన్స్పెక్టర్ శైలేంద్ర కుమార్, బాయిలర్స్ ఇన్స్పెక్టర్ సుష్మ, అగ్నిమాపక శాఖ ప్రతినిధి షరీఫ్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాశీ ఘాట్ ను తలపించే రీతిలో గణేష్ ఘాట్ 108 తెప్పలతో శివాకృతి కార్యక్రమం





## మహాద్భుతంగా ఉండనుంది
## హరహరమహాదేవ్ శంభోశంకర నినాదాలతో గణేష్ ఘాట్ మారుమోగునున్నది



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

నెల్లూరు రూరల్ నియాజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, గణేష్ ఘాట్‌లో కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగర కమీషనర్ సూర్యతేజ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15వ తేదీన సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. సింహపురి కార్తీక దీపోత్సవ సమితి చేపట్టిన ఈ పవిత్ర కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడిగా అన్నిరకాలుగా అండగా ఉంటామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి కార్తీక దీపాలు చేతపట్టుకొని వేలాదిమంది మహిళలతో శోభాయాత్ర, 6 గంటలకు గంగాహారతి అనంతరం 108 తెప్పలతో శివాకృతి కార్యక్రమం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రతి కార్యక్రమాన్ని వినూత్నంగా చేస్తారు. ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని కూడా భారీస్థాయిలో చేస్తున్నారని నగర కమీషనర్ సూర్యతేజ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మి, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లిక, ఉపాధ్యక్షులు కొండూరు జయప్రద, నిర్వాహకులు విజయ్ కుమార్, రాజేష్, ముక్కాల వ్యాస ప్రసాద్, కొండూరు జయరాం, బాలు సుబ్బా రావు, శ్రీకాంత్ మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ పాలూరు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

## రైతులకు ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు సూచన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 5)

పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులకు ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని నికరంపల్లి, తిప్పాయపాలెం గ్రామాల యందు ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి, మిరప పంటలను పరిశీలించడం జరిగింది. ప్రత్తిలో పచ్చదోమను గమనించడం జరిగింది. నత్రజని సంబంధిత ఎరువులు మోతాదుకు మించి వేసుకోవడం వలన రసం పీల్చే పురుగులు ఉధృతి ఎక్కువై పంటకు హాని చేస్తాయని, కావున మోతాదుకు మించి నత్రజని సంబంధిత ఎరువులు వాడవద్దని తెలియజేస్తూ, రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ , ఇమిడా క్లోప్రిడ్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.తదనంతరం నికరంపల్లి, తిప్పాయపాలెం గ్రామాల యందు గ్రామసభలు ఏర్పాటు చేసి పొగాకు పంటకు ప్రత్యామ్నా యంగా కంది, మినుము, శనగ వంటి అపరాల పంటలను సాగు చేసుకోవాలని తెలియజేసారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగు చేసే మినుము, శనగ, మొక్కజొన్న, వరి, జొన్న, మిరప పంటలకు, ఫసల్ బీమా పథకంలో భాగంగా, రైతులే మీ సేవా కేంద్రాల ద్వారా గాని దగ్గరలోని సచివాలయంలో గాని పంటల బీమా చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నికరంపల్లి, తిప్పాయపాలెం వీఏఏ, వీహెచ్ఏలు గణేష్, శివ శంకర నాయక్, రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజులు విడుదల చేయాలి

## ఒంగోలు నగరంలో భారత విద్యార్థి సమాఖ్య

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)




నవంబర్ 6వ తేదీన జరిగే కూటమి ప్రభుత్వ మంత్రివర్గ సమావేశంలో పెండింగ్‌లో వున్న అన్ని రకాల ఫీజులు విడుదల చేయాలని కోరుతూ ఒంగోలు నగరంలో భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం నుండి సాయిబాబా గుడి సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీ నందు విద్యార్థులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మూడువేల కోట్ల రూపాయల ఫీజులను చెల్లించేలా మంత్రివర్గంలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అమ్మకు వందనం పథకాన్ని అమలు చేసి ప్రతి విద్యార్థికి 15000 వెంటనే చెల్లించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలినీ అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రకాశం జిల్లా యూనివర్సిటీ నిర్మాణం కోసం నిధులను కేటాయించాలి తెలిపారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే విజయ్ ఒంగోలు నగర కార్యదర్శి బి.వీరస్వామి నాయకులు కార్తీక్, విజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులతో నేదరుమల్లి భేటీ





(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, నవంబర్ 5)

వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులతో భేటీ అయ్యారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అనుసరించాల్సిన వ్యూహం, ప్రతిపక్ష టిడిపి నుంచి స్థానికంగా వైసిపి నాయకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సందర్భంగా చర్చించారు.

# ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం పై అవగాహన కార్యక్రమం

## ఎబిపిఎంజెఎవై పథకం వృద్ధులకు వరం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 5)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించబడుతున్న ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం గురించి మంగళవారం ఆర్.టి.సి రిటైర్ ఉద్యోగుల కార్యాలయం నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు వృద్ధులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వృద్ధులందరికీ ఐదు లక్షలు ఆరోగ్య బీమా కవరేజీని లభిస్తుందని అవగాహన కలిగించారు. ఈ పథకం కింద, వృద్ధులలో సంభవించే అనేక ప్రధాన,ముఖ్యమైన వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించనున్నారని తెలిపారు. ఇందులో క్యాన్సర్ వంటి ప్రధాన వ్యాధులతో పాటు గుండె జబ్బులు,కిడ్నీ జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాటరాక్ట్ వంటి వ్యాధులు కూడా కవర్ అవుతాయని అన్నారు. ఇంట్లో వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డ్ ఉంటే కుటుంబ ఖర్చులు తగ్గుతాయని అలాగే ఆందోళనలు కూడా తగ్గుతాయని 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వృద్ధులు ప్రతి ఒక్కరూ మీసేవ, సచివాలయంలో ఆధార్ కార్డుతో నమోదు చేసుకొని ఈ కార్డును పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,ఆర్.టి.సి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.





# అనుపల్లికి ఆదాల పరామర్శ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

కోవూరు పట్టణానికి చెందిన అనుపల్లి అశోక్ రెడ్డి సతీమణి సులోచనమ్మ సోమవారం కాలం చేశారు. ఈనేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం అనుపల్లి నివాసంకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆమె మరణానికి గల కారణాలను అనుపల్లి అశోక్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆకస్మిక మరణం కలచివేసిందని, సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనుపల్లిని పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, శశికాంత్, బెల్లంకొండ వెంకయ్య, కార్య నవీన్, తదితరులు ఉన్నారు.



# ఆటోల్లో పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఎక్కించుకో రాదు

## ఎస్ఐ కోటయ్య





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, నవంబర్ 5)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మంగళవారం విజిబుల్ పోలీసు కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ జి కోటయ్య అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలను ఆపి ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదాల గురించి కూలీలకు వివరించడం జరిగింది. ఆటోలో ఎక్కువ మంది ప్రయాణం చేయడం ఆటో డ్రైవర్లు ఎక్కువ మందిని తీసుకు వెళ్ళరాదని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ కూలీలు, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణితో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పలు విషయాలను చర్చించారు.

# పిల్లలకు ప్యాడ్‌లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 5)

కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా జిల్లా మైనార్టీ కార్యదర్శి రుసుం ఖాజా రఫీ ఆధ్వర్యంలో పిల్లలకు ప్యాడ్స్ అందించారు. పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహచౌదరి చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# కారుమూరికి స్వాగతం పలికిన వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

ఒంగోలులోని వైసీపీ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి వచ్చిన ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావుకి స్వాగతం పలికారు వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం జోన్ 5 అధ్యక్షులు బొట్ల రామారావు, మూడు జిల్లాల యొక్క విభాగాల జోనల్ ఇన్చార్జి బొట్ల సుబ్బారావు, శ్రీకృష్ణ ఫ్రెండ్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కోటి యాదవ్, తదితరులు ఉన్నారు..

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# అనుపల్లికి ఆదాల పరామర్శ

(షణ్ముఖ వెలుగు, కోవూరు, నవంబర్ 5)

కోవూరు పట్టణానికి చెందిన అనుపల్లి అశోక్ రెడ్డి సతీమణి సులోచనమ్మ సోమవారం కాలం చేశారు. ఈ నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మంగళవారం అనుపల్లి నివాసంకు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆమె మరణానికి గల కారణాలను అనుపల్లి అశోక్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆకస్మిక మరణం కలచివేసిందని, సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనుపల్లిని పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, శశికాంత్, బెల్లంకొండ వెంకయ్య, కార్య నవీన్ తదితరులు ఉన్నారు.

# రైతులు బీమా కట్టుకుంటేనే నష్టపరిహారం

## మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 5)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో రబీ సీజన్లో రైతులు బీమా కట్టుకుంటేనే నష్టపరిహారం వస్తుందన్ని మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏ పంటకు ఎంత కట్టుకోవాలో ప్రభుత్వం ప్రకటన విడుదల చేసినది. ప్రతి ఒక్క రైతు మీసేవ కేంద్రంలో కానీ సి ఎస్ సి కేంద్రంలో కానీ బీమా నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. రైతులు ఇంకా ఏవైనా మరిన్ని వివరములు కావాలంటే మీ సమీప మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి వివరములు తెలుసుకోవచ్చని తెలిపారు.

# భీమాను రైతులు వినియోగించుకోగలరు

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో జోష్ణ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 5)

కనిగిరి మండల పరిధిలో తుమ్మగుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో జోష్ణ విలేజ్ అగ్రికల్చర్ పాల్గొని రైతులకి పంటలపై ఈ క్రాఫ్ ఈ కేవైసీ గురించి పంటల కు పురుగు నివారణ సేంద్రియల గురించి తుమ్మకుంట పరిసర ప్రాంత రైతు ప్రజలకు గ్రామస్తులకు అదేవిధంగా చల్లగిరగలా గ్రామం రైతులకు గ్రామస్తులకు పంటలు వేసుకునే రైతులకు ఏ.వో జోష్ణ అగ్రికల్చర్ సిబ్బంది పంటలు వేసుకునే వారికి సూచనలు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటూ తుమ్మకుంటలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రస్తుతం సీజన్లో మినుము. అలసంద. కంది. పొగాకు. మిరప. వరి.పంటలు సాగు చేసుకునే పంటలకు బీమా పథకాల్లో భాగంగా రైతులే మీసేవ కేంద్రాల ద్వారా గాని దగ్గర్లో సచివాలయంలో గాని పంటల భీమా చెల్లించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుమ్మగుంట. ప్రజలకు.చల్లగిర గల ప్రాంత ప్రజలకు వి. ఏ. మహబూబ్ ప్యారి. చల్లగిర గల. వి. ఏ.షేక్ నజ్మా తెలిపారు. కార్యక్రమంలో సచివాల అగ్రికల్చర్ సిబ్బంది తుమ్మగుంట గ్రామస్తులు, ప్రజలు, గ్రామ సభలో పాల్గొన్న టిడిపి యువ నాయకుడు ఇండ్ల రామకృష్ణ, నారబోయిన కొండయ్య, నారబోయిన వెంకటయ్య.గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగ దేవతలను ఆరాధించే పండుగ నాగుల చవితి









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)

కార్తీక మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే తిథి చవితిని నాగుల చవితి పండుగగా జరుపుకుంటారు. నేడు నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలో నాగేంద్ర స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. తెల్లవారు ఝామున పుణ్య స్థానాలను ఆచరించి నాగేంద్ర స్వామీ ఆలయానికి చేరుకుని అక్కడి నాగేంద్ర స్వామి వారికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, రంగారాయుడు చెరువు, నెల్లూరు బస్టాండ్ వినాయకుని గుడి వద్ద ఉన్న నాగేంద్ర స్వామి పుట్ట, భాగ్యనగర్ ఫోర్త్ లైన్ లోని ఉన్న నాగేంద్ర స్వామి పుట్టవా వద్ద గల నాగేంద్ర స్వామి వారి పుట్ట కు మహిళలు విశేషంగా పోటెత్తారు. ముందుగా కార్తీక దీపాలు వెలిగించిన అనంతరం పుట్ట వద్ద నాగేంద్ర స్వామి వారికి ఆవు పాలను పోసి భక్తులను తమ భక్తిని చాటారు. నాగేంద్ర స్వామి అనుగ్రహం తమ పై ఎల్లవేళలా ఉండాలని స్వామివారిని ఆకాంక్షించారు. ఆలయానికి వచ్చిన మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.







# ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, నవంబర్ 5)

సత్యవేడు నియోజకవర్గ ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశం వరదయ్య పాలెం మండలం చిన్న పాండూరులో జరిగింది. ఈ సమావేశానికి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రబాబు లు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేల రూ" ఇవ్వాలని.ఆశా వర్కర్లు రాస్తున్న రికార్డులను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని డి ఎం హెచ్ ఓ సంతకంతో గుర్తింపు కార్డులు అందరికీ ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ రెండు జతలు అందరికీ ఇవ్వాలని,గర్భిణీలను పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లిన సందర్భాలలో ఆశా వర్కర్లకు టిఏజిఏలు సౌకర్యం కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు అందరికీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందరికీ కల్పించాలని, జీవితంలో సగభాగం పింఛనుగా ఇవ్వాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు నాగార్జున, చంద్ర పాల్గొని చిన్న పాండూరు పి హెచ్ సి పరిధిలో రాత్రి వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని,రాత్రిపూట డ్యూటీలను ఆశా లకు వేయకూడదని,ఆ డ్యూటీలను నర్సులకు,ఏఎన్ఎం లను నియమించాలని లేదా ఆ డ్యూటీ లు నిర్వహించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా ఇంకా అనేక సమస్యలపై ఆశా వర్కర్ల తో చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో మాకు ఉద్యోగ భద్రత లభిస్తుందని,జీతాలు పెరుగుతాయని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం అవుతామని అన్నారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రెడ్డి లత, జ్యోతి, వలర్మతి, సుకన్య, పుష్పలత, వెంకటమ్మ, రేఖ, కుముద, వల్లెమ్మ, వాణి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు పంటపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 5)

మండలంలోని మద్దలకట్ట రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి ఆధ్వర్యంలో పొగాకు పంటకు ప్రత్యామ్నాయ అపరాల సాగు అనే అంశం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరం రైతులకు పొగాకు పంట సాగు ఎక్కువగా చేస్తున్నారు దానివలన రానున్న కాలంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారన్నారు. పొగాకు సాగు చేయడం వలన గాలి, వాతావరణం కలుషితం అవడం నీరు కలుషితం ,భూమి ఆరోగ్యం దెబ్బ తినడం మానవాళి ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు రావడమే జనాలు మత్తుకు బానిసలవ్వడం మొదలు ఇబ్బందులు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా పొగాకు పంటను అధిక మొత్తంలో సాగు చేయడం వలన ప్రభావంతో కూలీల ఖర్చు ఎక్కువ మార్కెట్ ధరలు మారుతున్న రైతులు ఇబ్బంది పడతారని కావున మానవాళికి ఇబ్బంది కలిగించే పొగాకు పంటను సాగును రైతులు తగ్గించుకోవాలని దాని వలన వాతావరణ మరియు మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి దీనిని గ్రహించి పొగాకు పంట సాగును తగ్గించి, దానికి ప్రత్యామ్నాయంగా అపరాలైన శనగ, మినిము, బొబ్బర్లు ,ఉలవలు వంటి పంటలను సాగు చేయడం వలన భూమి ఆరోగ్యం బాగుపడటమే గాక, మినిము వంటి పంటలు వేయడం వలన భూమిలో నత్రజని లభ్య శాతం ఎక్కువగా పెరుగుతుందని తెలియజేశారు. ఎందుకనగా లెగ్యుమ్ జాతి మొక్కల వేర్ల బుడిపలు ఉంటాయని దాని వలన నత్రజని స్థిరీకరణ జరుగుతుందని, పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాల సాగును ప్రోత్సహిస్తున్నామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకుడు శ్రీకాంత్ , పశుసంవర్ధక సహాయకులు బాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.






# జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, నవంబర్ 5)

జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌ను సింగరాయకొండ సిఐ హజరత్తయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ హాజరత్తయ్య మాట్లాడుతూ,పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేసే కోర్టుకు పంపాలని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని బాధితులతో మర్యాదగా ప్రవర్తించి నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు, ముఖ్యంగా గంజాయి పేకాట కోడిపందాలు పై ప్రత్యేక నిఘా పెట్టాలని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, దొంగతనాలు జరగకుండా రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ద్రోహం చేస్తామంటే చూస్తూ ఊరుకోం



**అన్నదాతలకు అన్యాయం చేసేందుకే కాకాణి కుయుక్తులు**
**ఐదేళ్ల వైసీపీ పాలనలో కనుపూరు కాలువను**
**అక్రమ సంపాదనకు అడ్డాగా మార్చుకున్నాడు**
**ఇప్పుడు రైతులకు మంచి జరుగుతుంటే ఓర్వలేకపోతున్నాడు**
**రైతుల భాగస్వామ్యంతో కాలువల్లో పూడికతీత జరుగుతుంటే**
**కాకాణికి అంత కడుపు మంట ఎందుకో**
**టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)**

వైసీపీ పాలనలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని విచ్చలవిడిగా ప్రజల సొత్తు దోపిడీకి పాల్పడ్డాడు. ప్రశ్నించిన ప్రతిపక్షాలను అణిచి ఇష్టానుసారంగా చెలరేగిపోయాడు. కనుపూరు కాలువ కేంద్రంగా ఐదేళ్లలో కోట్లాది రూపాయలు దోచుకున్నాడని టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు ఆరోపించారు. నిండా నీళ్లు పారుతున్న కాలువల్లో పడవలతో పూడికతీత అంటూ కోట్లు స్వాహా చేశారన్నారు. ప్రజాభిమానం, భగవంతుడి ఆశీస్సులతో ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇరిగేషన్ వ్యవస్థపై సంపూర్ణ అవగాహన ఉన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాలువల దుస్థితిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకోవడంతో ఇరిగేషన్ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైన విషయాన్ని వివరించారన్నారు. నార్లు పోసుకోకముందే కాలువల్లో పూడిక తీసి సాగునీటి పారుదలపై రైతులకు భరోసా కల్పించేందుకు ఓ అండ్ ఎం పనులకు శ్రీకారం చుట్టారన్నారు. రైతుల భాగస్వామ్యంతో వారి పర్యవేక్షణలోనే పనులు ప్రారంభించారన్నారు. దేవుడి దయతో ఈ ఏడాది జిల్లాలోని జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు చేరాయన్నారు. ఎకరాకు నాలుగు పుట్లకు పైగా ధాన్యం పండించుకునేందుకు అవకాశం ఉన్న అదును ఇప్పుడు ఉందన్నారు. గత ఐదేళ్లలో అదును పోయిన తర్వాత డిసెంబరులో నీళ్లు ఇవ్వడంతో రైతులు చాలా నష్టపోయారన్నారు. పైరుకు దోమపోటు తగిలి సగటున ఎకరాకు రెండు పుట్లకు పైగా దిగుబడి కోల్పోయారన్నారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న అదునుతో రైతులకు ప్రయోజనం కల్గించాలని మా ప్రభుత్వంతో పాటు మా ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇది ఓర్వలేని కాకాణి గోవర్ధన్ రెడ్డి తన అనుంగ శిష్యులతో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడు. టెండర్లు పూర్తవకుండా పనులు ఎందుకు చేస్తారని రైతులను ప్రశ్నిస్తారట. కాకాణి గోవర్ధన్ రెడ్డి తమ ఐదేళ్ల పాలనలో ఏ సీజన్లో అయినా ఒక్క కాలువలో పూడిక తీయించారా..ఒక్క సారైనా అదును ప్రకారం రైతులకు సాగునీరు అందించారా ? గతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా వెలగబెట్టిన కాకాణి ఇప్పుడు రైతులు చేసుకుంటున్న పనులను అడ్డుకుంటాడంట. ఈ రోజు కాకాణి ఇక్కడికి వచ్చింటే రైతులందరూ ఒక ప్రశ్న వేయాలనుకున్నారు. పడవలతో పూడిక తీసి ఎంత స్వాహా చేశారో నిలదీయాలనుకున్నారు. ఇప్పుడు అత్యంత పారదర్శకంగా డోజర్లు, ప్రొక్లెయిన్లతో పూడిక తీయడాన్ని కాకాణి ఓర్వలేక పోతున్నాడు. రైతులకు మంచి జరగడాన్ని సహించలేకపోతున్నాడన్నారు. కాకాణి జిమ్మిక్కులను, రైతులకు ద్రోహం చేసే ప్రయత్నాలను పొదలకూరు మండల ప్రజలు, తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరమిస్తామంటే ఇది వైసీపీ ప్రభుత్వం కాదని గుర్తుంచుకోండి. సోషల్ మీడియా వేదికగా అవాస్తవాలను ప్రచారం చేసుకుంటుంటే ఐదు నెలలుగా ఓపికగా భరించామన్నారు. మా సహనాన్ని చేతకానితనంగా భావించవద్దన్నారు.

వైసీపీ అరాచక పాలనలోనే మేం అవినీతి, అక్రమాలపై పోరాడి అనేక మంది అధికారులను ఇంటికి పంపించామన్నారు. మేం కాని, మా నాయకుడు సోమిరెడ్డి కానీ ప్రతి అవినీతి వ్యవహారాన్ని స్పష్టమైన ఆధారాలతో బయటపెట్టామన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి లాగా గుడ్డ కాల్చి ముఖాన వేసే ప్రయత్నం మేం ఏనాడు చేయలేదన్నారు. రైతుల నోరుగొట్టే ప్రయత్నాలను ఇప్పటికైనా మానుకోవాలని కాకాణికి హితవు పలుకుతున్నాం. అన్నదాతలకు ద్రోహం చేసే ప్రయత్నాలను కొనసాగిస్తే ఈ సారి ఎన్నికల్లో పొదలకూరు ప్రజలు కనీసం డిపాజిట్ కూడా ఇవ్వరని గుర్తుంచుకోండని హితవు పలికారు.

## అపార్ ఐడీ కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)** జిల్లాలోని ప్రభుత్, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులందరికీ అపార్ ఐడీ కార్డుల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్




సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు అపార్ ఐడి కార్డులు మంజూరు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో మనబడి మన భవిష్యత్తు అభివృద్ధి పనుల పూర్తి మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహాశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు లోని వివరాలకు, స్కూలు రికార్డు లోని వివరాలకు సరిపోయిన విద్యార్థిని, విద్యార్థులకు వెంటనే అపార్ ఐడి కార్డు మంజూరు చేయాలని, ఒకవేళ ఆధార్ కార్డులో సరిగా ఉండి, స్కూల్ రికార్డుల్లో తేడా ఉన్నట్లయితే సంబంధిత రికార్డులను సరిచేసి, నిర్ణిత ఫారంలో పూర్తిచేసి అపార్ ఐడి కార్డు మంజూరు చేయాలన్నారు. ఈ రెండు కేటగిరీల విద్యార్థిని విద్యార్థులకు వారం రోజుల్లోపు సంబంధిత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మిగిలిన వారి విషయంలో ఆధార్ కార్డులో మార్పు చేర్పులకు సంబంధిత పాఠశాలలోనే ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ నెల 14 న మెగా తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు రాష్ట్రమంతటా ఒకే రోజున ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా పి జి ఆర్ ఎస్ లో వచ్చేటువంటి అర్జీలను ఆడిట్ చేసేందుకు ప్రత్యేకంగా పదిమంది అధికారులతో టీమును నియమించామన్నారు. ఈ టీం సభ్యులు జిల్లా మొత్తంలో వచ్చిన అర్జీలను పరిష్కరించిన విధానంను పరిశీలిస్తారని, సరైన కారణం లేకుండా తిరస్కరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా హౌసింగ్ లో స్టేజ్ కన్వర్షన్ల పై దృష్టి పెట్టాలని, కంప్లీషన్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పని దినాలు పెంచాలని, 70 వేల పనిదినాల లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకోవాలని, అలాగే నరేగా పనుల్లో ప్లాంటేషన్ ఫిట్టింగ్, ఫామ్ పాండ్స్ పూర్తి చేయుటకు మట్టి పనుల్లో లేబర్ కాంపౌండ్ పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పంచాయతీల్లో ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని , ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. అలాగే అంగన్వాడీలలో మంచినీటి వసతి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , జడ్పీ సీఈవో మోహన్ రావు, హౌసింగ్, డ్వామా పిడి లు వేణుగోపాల్, గంగా భవాని, డీఈవో బాలాజీ రావు, సర్వ శిక్ష ఏపీవో ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 5)** జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో వ్యవసాయ అనుబంధ రంగాలలో అమలవుతున్న కార్యక్రమాలు, లక్ష సాధన పై కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పంటల విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరం మేరకు ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తూ ఎరువుల కొరత రాకుండా చూడాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా పొలంబడి కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. సిసిఆర్సి కార్డులు, భూసార పరీక్ష కార్డులు నూరు శాతం రైతులు అందించాలన్నారు. ఏపీఎంఐపీ పథకం కింద మంజూరైన మైక్రో ఇరిగేషన్ పరికరాల కు సంబంధించి రైతుల వాటాను చెల్లించే విధంగా వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపీ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ఏడాది సాగు చేపడుతున్న ఉద్యాన పంటలైన ఆయిల్ ఫామ్, నిమ్మ తదితర పంటలకు డ్రిప్ ఇరిగేషన్ అనుసంధానం చేయాలన్నారు పశువుల షెడ్ల నిర్మాణ పనులు, పశుగణన వేగవంతం చేయాలని పశుసంవర్ధక శాఖ జెడి కి సూచించారు. బ్యాంకర్లు, అధికారులు మత్స్యకార గ్రూపులతో సమావేశాలు నిర్వహించి మేకనైజ్డ్ బోట్లు పొందే విధంగా చైతన్యం తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో వివిధ రకాల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ముందుగానే పంటల్లో వచ్చే తెగుళ్లను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో అమలవుతున్న పథకాల లక్ష్యసాధనకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్య వాణి, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, మార్కెటింగ్ ఏడి అనిత ,ఆత్మా పీడీ, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

---

## ఒంగోలు అభివృద్ధికి మున్సిపల్, సచివాలయ సిబ్బంది తోడ్పడాలి

**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బిఎన్ పిలుపు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 5)**

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఒంగోలు నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పిలుపునిచ్చారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్ లో ఒంగోలు మునిసిపల్, సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యేలు ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంగోలు నగర మున్సిపల్ చైర్మన్ గంగాడ సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ రానున్న నెల రోజుల కాలంలో ఒంగోలు మునిసిపల్ సిబ్బంది ప్రతి డివిజన్లో తిరిగి ఆయా డివిజన్లో పరిధిలోని తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, జంగిల్ క్లియరెన్స్ వంటి సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గం చూపించి పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేయాలన్నారు. అలాగే సచివాలయం సిబ్బంది ఆయా డివిజన్ లోని ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. ఇంటిలోని యజమాని చేసే పని, ఇంటి నంబరు, చదువుకునే విద్యార్థుల సంఖ్య, సొంత ఇల్లు, అద్దె ఇల్లు, నిరుద్యోగ యువత సంఖ్య, రేషన్ కార్డు ఉందా లేదా, మంచినీరు కనెక్షన్ ఉందా లేదా అనే వివరాలు పూర్తిస్థాయిలో ఆధార్ కార్డుతో సహా తీసుకురావాలన్నారు. వీటి ద్వారా రానున్న కాలంలో వాళ్ళ సమస్యలను వేగంగా పరిశీలించవచ్చు అన్నారు. అధికారులు సరిగా పనిచేయునప్పుడు మాత్రమే ప్రజలు నేరుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేల వద్దకు వస్తానన్నారు. ప్రజలు నేరుగా అధికారులను కలవాలి అన్నాడు. అధికారుల వద్ద కానీ పనిని తమ వద్దకు తీసుకురావాలన్నారు. ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధి వంటి వారన్నారు. ప్రజల సమస్యలను అధికారులు తీరిస్తే, అధికారుల సమస్యలకు తాముగా అండగా ఉంటాం అన్నారు. గతంలో మునిసిపల్ కార్యాలయంలో సగం మంది ఎటువంటి ఉద్యోగాలు చేయకుండా జీతాలు తీసుకున్నారన్నారు. అటువంటి ఏరి వేస్తామన్నారు. మున్సిపల్ కి రావాల్సిన ఆదాయం రూ. 4.50 కోట్లు కొంతమంది ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నానన్నారు. అటువంటి వాడిని పట్టుకొని పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తామన్నారు. అలాగే మునిసిపాలిటీ ఆదాయం కచ్చితంగా వసూలు చేస్తే రూ. 120 కోట్లు వస్తుందన్నారు. వాటిలో సిబ్బంది జీతాలు 50 కోట్లు పైగా పోగా, మిగిలిన వాటితో ఒంగోలు నగరం అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఒంగోలు పట్టణ సుందరీకరణ తో పాటుగా, శివారు కాలనీలలో పారిశుధ్య, రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా శ్రీనివాస థియేటర్ రోడ్డు, మంగమూరు రోడ్డు, మంగమూరు రోడ్డు క్రాస్ రోడ్డు వద్ద అండర్ బవే పాస్ వంటి ఆధునీకరణ పనులు కూడా చేయవచ్చు అన్నారు. ఉద్యోగులు ప్రజల సమస్యలు తీర్చేందుకు బాసటగా నిలవాలని అన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యోగుల ముందు ఉండాలి అన్నారు. ప్రతి సమస్యను తమ వద్దకు తేవద్దన్నారు. అలాగే తాము అడిగే పనులను వెంటనే చేయాలన్నారు. రూల్స్ అడ్డు చెప్పొద్దు అన్నారు. మాకు అంతకన్నా రూల్స్ ఎక్కువ తెలుసు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరవేసేది ఉద్యోగులే అన్నారు. ఉద్యోగులు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. ప్రజలకు మీరు అండగా ఉంటే, మేము మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఒంగోలు నగర డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు మలగా రమేష్, ఒంగోల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

